RNI No : TELTEL/2022/85167

# పద్మక్రాంతి

(వాస్తవాలు వెలుగులోకి)

తెలుగు దినపత్రిక

సంపుటి : 03 | సంచిక : 127 | రంగారెడ్డి | ఎడిటర్ : గంజి వెంకటేశ్ | శనివారం , ఏప్రిల్ 26 , 2025 | పేజీలు : 8 | వెల: 3 రూ

Volume: 03 | Issue :127 | Rangareddy | Editor: Ganji Venkatesh | Saturday, April 26, 2025 | Pages:8 | Price: 3/-

## సెలవులతో యాదగిరిగుట్టలో పెరిగిన రద్దీ

యాదగిరిగుట్ట,ఏప్రిల్25(పద్మక్రాంతి):



యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో భక్తుల రద్దీ బాగా పెరిగింది. సెలవుల కారణంగా భక్తులు స్వామివారి దర్శనానికి వచ్చారు. దీంతోఆలయ పరిసరాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. వేసవి సెలవుల దృష్ట్యా భక్తులు ఆలయానికి తరలివచ్చారు. శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి దర్శనానికి భక్తులు క్యూలైన్లలో బారులుతీరారు. ప్రసాద విక్రయశాల, సత్యనారాయణ స్వామి వ్రత మండపం, కొండకింద విష్ణు పుష్కరిణి, కారు పార్కింగ్, బస్టాండ్ ప్రాంతాల్లో భక్తుల సందడి నెలకొంది. మరోవైపు జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో ముందస్తుగా దేవస్థానం తమ భద్రతా బలగాలను అప్రమత్తం చేసినట్లు ఆలయ ఈవో భాస్కరరావు తెలిపారు.



## శుభం ద్వివేది కుటుంబానికి యోగి పరామర్శ

కుటుంబ సభ్యుల రోదనలతో కన్నీరు చిందించిన యోగి

కాన్పూర్,ఏప్రిల్ 25(పద్మక్రాంతి):

మిగతా 3 లో

## దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం

- ఉగ్రవాదం తుదముట్టించేందుకు సంఘటిత పోరాటం
- శ్రీనగర్‌లో మీడియాతో రాహుల్

శ్రీనగర్,ఏప్రిల్ 25(పద్మక్రాంతి):

పహల్‌గామ్ ఉగ్ర దాడి వెనుక వ్యూహం దేశ ప్రజలను చీల్చడం అని, ఉగ్రవాదాన్ని శాశ్వతంగా ఓడించేందుకు భారత్ సంఘటితంగా నిలవడం

3 లో



## నోవాటెల్‌లో భారత్ సమ్మిట్ ప్రారంభం

### సమ్మిట్‌లో పాల్గొన్న మంత్రి పొంగులేటి

హైదరాబాద్,ఏప్రిల్25(పద్మక్రాంతి):



హెచ్ఐసీసీలోని నోవాటెల్ వేదికగా తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో 'భారత్ సమ్మిట్' జరుగుతోంది. పెట్టుబడులు, న్యాయం, అహింస, ప్రపంచ శాంతి లక్ష్యంగా దీన్ని నిర్వహిస్తున్నారు. వివిధ దేశాల నుంచి ప్రతినిధులు తరలివచ్చారు. భారత్ సమ్మిట్‌కు వచ్చిన విదేశీ ప్రతినిధులకు ఘనస్వాగతం లభించింది. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా కళాకారులు, పలువురు కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికారు. బోనాల డప్పులు, సాంస్కృతిక కార్యక్రమాలతో సదస్సుకు వారిని ఆహ్వానించారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు విదేశీ ప్రతినిధులు మంత్రముగ్ధులయ్యారు.

భారత్ సమ్మిట్ - 2025 లో డెలిగేట్స్ సదస్సులో సమాచార పౌర సంబంధాలు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిపాల్గొన్నారు. ఎంపీ లు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఫిన్ ల్యాండ్, థాయ్ లాండ్, బ్రిటన్ తదితర దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. మాజీ కేంద్ర మంత్రి దిగ్విజయ్ సింగ్ ఈ.సదస్సుకు సమన్వయ అధికారిగా వ్యవహరించారు.

# ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

### ర్యాలీలో పాల్గొన్న సీఎం తదితరులు



హైదరాబాద్,ఏప్రిల్25(పద్మక్రాంతి):

పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకోవాలని భారత్ ముక్తకంఠంతో నినదిస్తోంది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పాక్ పై దౌత్యపరమైన దాడికి తెరలేపింది. దేశం మొత్తం పాక్ కు వ్యతిరేకంగా నిరసనలు వ్యక్తం చేస్తోంది. ముష్కరుల దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్నారు. డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్, ఎంపి ఒవైసీ, మంత్రులు పాల్గొన్నారు. హైదరాబాద్ పీపుల్స్ ప్లాజా నుంచి నెక్లెస్ రోడ్, ఇందిరా గాంధీ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.. ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు.. ర్యాలీలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నాయి.. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. పర్యాటకులపై దాడి చేసి చంపడం తీవ్రమైన ఘటన.. అందరం ఒక్క-టై తీవ్రవాదంపై పోరాడాలి.. భారత ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యకు మద్దతు ఇవ్వాల్సిన సమయం ఇది.. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి.. దాడులకు పాల్పడిన వారికి తగిన బుద్ధి చెప్పాలి.. పార్టీలకు అతీతంగా పని చేయాలి.. తీవ్రవాదాన్ని అంతం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.



## సింధు జలాలు ఆపేస్తే మీ ఊపిరి ఆపేస్తాం

- మోడీ లక్ష్యంగా హాఫీజ్ ప్రేలాపనలు

లాహోర్,ఏప్రిల్ 25(పద్మక్రాంతి):



పాకిస్థాన్ బేస్డ్ ఉగ్రవాద సంస్థ లష్కర్-ఇ-తోయిబా వ్యవస్థాపకుడు హాఫీజ్ ముహమ్మద్ సయీద్ కారుకూతలు కూశాడు.

మిగతా 3 లో

## జేబులు నింపుకునేందుకే కాళేశ్వరం

### వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్ఏపై చర్చించి చర్యలు

### బీఆర్ఎస్ రైతులకు క్షమాపణలు చెప్పాలి

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్,ఏప్రిల్ 25(పద్మక్రాంతి):

రైతులకు బీఆర్ఎస్ క్షమాపణ చెప్పాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశా-రు. ఎన్‌డీఎస్ఏ రిపోర్టుపై అధ్యయం చేసా-మన్నారు. వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్ఏపై చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. ఎవడి అయ్య జాగీరు అని కట్టారని ప్రశ్నిస్తూ.. కాళేశ్వరం రైతుల

మిగతా 3 లో

## కాశ్మీర్‌లో ఆర్మీ ఆపరేషన్

### లష్కరేకమాండర్ అల్తాఫ్ హతం



శ్రీనగర్,ఏప్రిల్25(పద్మక్రాంతి):

జమ్మూకశ్మీర్‌లో ఉగ్ర మూకలపై భద్రతా దళాలు తుపాకులు గర్జిస్తున్నాయి. తాజాగా లష్కరే టాప్ కమాండర్ అల్తాఫ్ లల్లీని మట్టుబెట్టాయి. పహల్గాం దాడిలో పాల్గొన్న వారి కోసం జల్లెడపడుతున్న భద్రతా దళాలకు బందీపొరాలో అల్తాఫ్ ఆచూకీ తెలిసింది. శుక్రవారం ఉదయం ఆర్మీ-పోలీసు దళాలు జాయింట్ ఆపరేషన్ చేపట్టాయి.

మిగతా 3 లో

## కొల్లేరు సరిహద్దులపై మరోసారి పరిశీలన

- సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు

న్యూఢిల్లీ,ఏప్రిల్ 25(పద్మక్రాంతి):



కొల్లేరుపై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. కొల్లేరు సరిహద్దులపై మరోసారి పరిశీలన జరపాలని సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి జస్టిస్ బీఆర్. గవాయి ధర్మాసనం ఆదేశాలు ఇచ్చింది. కొల్లేరు వన్యప్రాణుల అభయారణ్యంపై తనిఖీ జరపాలని కేంద్ర సాధికార కమిటీకి సూచించింది. కొల్లేరులో ప్రైవేటు భూములను నోటిఫై చేయడంపై ప్రైవేటు మత్స్యకారుల సంఘం సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో

మిగతా 3 లో

## శాంతిభద్రతలపై రాజీలేదు

### డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

కాకినాడ,ఏప్రిల్25(పద్మక్రాంతి):



శాంతిభద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, అసాంఘిక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా.. పార్టీతో సంబంధం లేకుండా చర్యలు తీసుకుంటామని ఉ పముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరించారు. కూటి ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని అన్నారు. అలాగే సంక్షేమకార్యక్రమాలకు నిధులు వెచ్చిస్తున్నామని అన్నారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో పిఠాపురం నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకువెళ్తోందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. కూటమి ప్రభుత్వ నాయకుల మంతా సమన్వయంతో.. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి

మిగతా 3 లో

## ధాన్యం కొనుగోలులో తీవ్ర నిర్లక్ష్యం



- మద్దతు ధరలు రాక దళారులను ఆశ్రయిస్తున్న రైతులు
- వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన హరీష్ రావు

సిద్దిపేట,ఏప్రిల్ 25(పద్మక్రాంతి):

వడ్ల కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని హరీశ్‌రావు సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట వంటి జిల్లాల్లో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు-చేయకపోవడం వల్ల రైతులు దళారులకు అమ్ముకుంటున్నారని అన్నారు. క్వింటాకి 2,320 రూపాయలు మద్దతు ధర రావాల్సి ఉండగా దళారులకు 2 వేలు, 2,100 రూపాయలకే అమ్ముకుంటున్నారని చెప్పారు. ఇది రైతు

మిగతా 3 లో

## ముగిసిన చంద్రమౌళి అంత్యక్రియలు

### అంతిమయాత్రలో పాల్గొన్న మంత్రులు

### ఉగ్రవాద చర్యలను తుదముట్టించాలన్న హోంమంత్రి



3 లో



ప్రధాని మోడీతో సీఎం చంద్రబాబు

## కేంద్ర నిర్ణయానికి సంపూర్ణ మద్దతు

న్యూఢిల్లీ,ఏప్రిల్25(పద్మక్రాంతి):

పహల్గాం దుర్ఘటననేపథ్యంలో కేంద్రం తీసుకునే ఎటువంటి చర్యలకైనా తమ మద్దతు ఉంటుందని, దీనికి కట్టుబడి ఉన్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శుక్రవారం ఆయన ప్రధాని మోడీతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మే 2వ తేదీన ఏపి రాజధాని అమరావతి పునర్నిర్మాణం పనులకు శంఖుస్థాపన కార్యక్రమం జరగనుంది.. ఈ శంఖుస్థాపన చేసేందుకు రావాలని ప్రధానికి సీఎం చంద్రబాబు ఆహ్వానం పలికారు. గత బడ్జెట్ సమావేశాల్లో ఏపీ రాజధాని అమరావతి నిర్మాణం కోసం 15 వేల కోట్ల రూపాయలు సమకూర్చనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. కాగా, లక్ష కోట్ల రూపాయల ప్రాజెక్టులకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నారు. వివిధ మంత్రిత్వ శాఖల ద్వారా అమరావతి పునర్ నిర్మాణానికి తోడ్పాటు-ను అందించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశ-ారు.కాగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో సీఎం చంద్రబాబు భేటీ- ముగిసింది. ఇరువురు మధ్య సుమారు గంట పాటు- కీలక చర్చలు జరిగాయి. పెహల్గామ్ ఉగ్రదాడి, తదనంతర పరిణామాలపై ఇరువురు నేతల మధ్య చర్చ కొనసాగింది. కేంద్ర ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యకు, నిర్ణయాలకు ఏపీ ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని ప్రధానికి సీఎం చంద్రబాబు తేల్చి చెప్పారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# సంపాదకీయం

## పాక్ ఎప్పుడూ పక్కలో బల్లెమే !

భారత్‌లో ఉగ్రదాడులు జరినప్పుడల్లా పాక్ బుకాయింపులతో కాలక్షేపం చేస్తుంది. తనకు సంబంధం లేదని చెబుతుంది. ఉగ్రవాదులకు మాదేశంలో స్థానం లేదని చెప్పడం కూడా అలవాటు చేసుకుంది. ముంబై ఉగ్రదాడుల సమయంలోనూ ఇదే చెప్పింది. అలాగే అజ్మల్ కసబ్ గురించి వివరాలు చెప్పినా కసబ్ మా దేశస్థుడు కాదని బొంకింది. చివరకు కసబ్ పుట్టుపూర్వోత్తరాలు బయటపడ్డాక కూడా అదే పాట పడింది. ఇప్పుడు పహల్గాం ఉగ్రదాడితో తమకు సంబంధం లేదని పేర్కొంది. మరి ఢిల్లీలోని పాక్ రాయబాబరి కార్యాలయంలో కేక్ సంబరాలపై ఆ దేశం స్పందించాల్సి ఉంది. ముష్కరులకు పాక్ పూర్తి మద్దతు ఇస్తోందన్న వాదనకు కేక్ వ్యవహారం పక్కా రుజువుగా నిలిచింది. ఇవన్నీ మరచిపోయి బలూచిస్థాన్ ఘటనలను భారత్‌కు అంటగట్టే ప్రయత్నం చేసి చేతులు కాల్చుకుంది. మనం టెర్రరిస్టుల జాబితా సమర్పించినా, వారు పాక్‌లో తిష్టవేసుకుని వున్నా వారిని మాత్రం అప్పగించడం లేదు. హాఫీజ్ సయీద్ లాంటి ఉగ్రవాదులను దాచిపెడుతోంది. వారికి పాలుపోసి పెంచుతోంది. ఇదంతా ఒక ఎత్తయితే దాడి తరవాత పాక్ నాయకులు చేస్తున్న ప్రకటనలు ఆ దేశ కుత్సితాన్ని బయటపెడుతున్నాయి. దాడులను ఏనాడు పాక్ ఖండించడం లేదు. ఆధారాలు చూపితే చర్యలు తీసుకోవడం లేదు. సరికదా తాజాగా కూడా పాక్ నేతల ప్రకటనలు ఉగ్రవాదులకు ఊతమించ్చేలా, పాక్ అండదండలతో వ్యవహారం నడిచినట్లుగా కనిపిస్తోంది. నిజానికి మత ప్రాతిపదికన భారత్‌ను చీల్చుకుని ఏర్పడ్డ పాక్ పాలకులు ఏనాడూ నిజాయితీగా లేరు. భారత్‌ను వర్గశతృవుగా చూపించి పబ్బం గడుపుకోవడం, కాశ్మీర్ బూచి చూపి ప్రజలను వశపర్చుకోవడం తప్ప..ఆ దేశం సర్వ నాశనం అయినా వారికి పట్టింపు లేదు. ఇదంతా నాటి భాతర పాలకులు చేసిన దుర్మార్గపు రాజకీయ క్రీనీడ కారణంగా మనకు సంక్రమించిన రావణకాష్టంగా చెప్పుకోవాలి. దీనికి ఎక్కడో ఓ చోట మందు పెట్టాలి. వ్రణం తీవ్రమయితే కాలు తీసేయాల్సిందే. పాక్ కాల్లూచేతులు విరిచేందుకు వెనకాడరాదు. ఇకపోతే పహల్గాంలో ఉగ్రదాడికి పాల్పడ్డ టెర్రరిస్టుల విషయంలో దాయాది పాక్ దేశ అసలు రంగు ఇప్పుడు బయటపడింది. బయటకు మాత్రం పహల్గాం టెర్రరిస్ట్ దాడితో మాకు సంబంధం లేదని సుద్దాపూస మాటలు మాట్లాడి.. దాడిని ఖండించింది. కానీ పాక్ ఉప ప్రధాని వ్యాఖ్యలతో వారి నిజస్వరూపం బట్టబయలైంది. 28 మంది అమాయక ప్రజలను అత్యంత కిరాతకంగా ఊచకోత కోసిన నరరూప రాక్షసులను పాక్ డిప్యూటీ పీఎం ఇషాక్ దార్ స్వాతంత్య్ర సమరయోధులతో పోల్చాడు. ఆయన వ్యాఖ్యలతో పాక్ వక్రబుద్ధి ప్రపంచదేశాల ముందు మరోసారి తేటతెల్లమైంది. పహల్గాం ఘటనపై ఇషాక్ దార్ ఇస్లామాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ జిల్లాలో దాడులు చేసిన వారు స్వాతంత్య్ర సమరయోధులు అని అభివర్ణించారు. భారత్ సింధూ నది జలాల ఒప్పందాన్ని రద్దు చేయడంపైన కూడా తనకు తోచిన వ్యాఖ్యలు చేశారు. పాకిస్తాన్‌లో 240 మిలియన్ల మందికి సింధు నది నీరు అవసరం. మీరు ఆ ఒప్పందాన్ని ఆపలేరు. ఒకవేళ ఇండస్ ట్రీటీ- రద్దు చేస్తే అది యుద్ధ చర్యకు సమానం అని హెచ్చరించారు.ఆ దేశం కూడా అదే విధమైన ప్రతిచర్యను ఎదుర్కొంటుందని అన్నారు. 28 మందిని మానవత్వం లేకుండా మట్టుబెట్టిన ఉగ్రవాదులను పాక్ ప్రధాని ఏకంగా స్వాతంత్ర సమరయోధులతో పోల్చడంపై భారత ప్రజలు భగ్గుమంటున్నారు. ఇదే పాక్ అసలైన బుద్ధి అని విమర్శిస్తు న్నారు. పాక్ సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోంది అనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. పర్యాటకులను మతం ఆధారంగా పరిశీలించి, అడిగి మరీ ఉగ్రమూకలు విచక్షణరహితంగా కాల్పులు జరిపాయి.ముష్కరుల పాశవిక దాడిలో 26మంది అమాయక ప్రజలు మృతి చెందగా.. మరికొందరు పర్యాటకులు బుల్లెట్ గాయాలకు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో పహల్గాంలో దాడికి పాల్పడిన ముష్కరుల కోసం భారత దళాలు జమ్మూ కాశ్మీర్‌ను అణువణువునా శోధిస్తున్నారు. అందరూ నిరాయుధులు.. సామాన్యులు..తమను విడిచిపెట్టాలని బతిమలాడినా ఉగ్రమూకలు పట్టించుకోలేదు. తలకు తూపాకీ గురిపెట్టి అత్యంత కర్కశంగా వారిని కడతేర్చారంటే ఎంతటి మత దురహంకారులో అర్థం చేసుకోవాలి. . కశ్మీర్‌లోని బైసరన్ లోయలో జరిగిన ఈ దాడి వెనక లష్కరే తయ్యబా చీఫ్ హాఫీజ్ సయీద్ హస్తం ఉన్నట్టు తాజాగా వెలుగులోకి వచ్చింది. సయీద్‌తో పాటు అతడి ముఖ్య అనుచరుడు సైపుల్లా..ఉగ్రమూకలను అమాయకుల మీద ఊసిగొల్పారని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. ఎల్‌ఈటీకి అనుబంధంగా ఉన్న కరుడుగట్టిక ఉగ్రవాదుల బృందం బైసరన్‌లో నిర్దాక్షిణ్యంగా 26 మంది అమాయకులను మట్టుపెట్టింది. నిఘా వర్గాల సమాచారం ప్రకారం, ఈ బృందంలో ప్రధానంగా విదేశీ ఉగ్రవాదులు ఉంటారు. వీరికి స్థానిక మిలిటెంట్లు తోపాటు కశ్మీర్‌లో మద్దతుదారులు మరికొందరు పని చేసినట్టు అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. పాక్ ప్రభుత్వ మద్దతుతో హాఫీజ్ సయీద్, అతడి ముఖ్య అనుచరులు ఈ ఉగ్రమూకలకు నేరుగా సహాయపడి ఉండొచ్చని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. ఎప్పుడైనా టెర్రరిస్టులు పాక్ నుంచే వస్తుంటారు. పాక్ నుంచే శిక్షణ పొందుతారు. పాక్ వారిని ఉసిగొల్పుతుంది. కనుక మనం తీసుకునే చర్యలు ప్రపంచం కూడా హర్షించేలా.. పాక్ నడ్డివిరిచేలా ఉండాలి. పాక్ ఇక జన్మలో కోలుకోకుండా చేయాలి. దెబ్బకొడితే జీవితాతంతం మరచిపోకుండా చేయాలి. అప్పుడే మనకు ఈ ఉగ్రదాడుల బెడద ఉండదు. అయితే ఎంతసేపు ఎవరు దాడిచేస్తారో అన్న అప్రమత్తతో పాటు ఉగ్రవాదుల ఏరివేతలో ఇజ్రాయిల్ సహకారం తీసుకుంటే మంచిది.

# కాందహార్ హైజాక్ నుంచి క్రమంగా దాడులు

- పాక్‌లో తిష్టవేసి మాస్టర్ ప్లాన్స్ వేస్తున్న టెర్రర్ గ్రూపులు
- హాఫీజ్ సయీద్ ఇందులో మాస్టర్ మైండ్

న్యూఢిల్లీ,ఏప్రిల్25(పద్మక్రాంతి):

కాందహార్ విమానం హైజాక్ ఘటనను ఏ భారతీయుడు మరచిపోడు. నేపాల్ వెళ్లిన ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని హైజాక్ చేయించి, జైలు నుంచి విడుదలయిన ఉగ్రవాదులంతా పాక్‌లోనే ఉన్నారు. వారే తదుపరి అనేక టెరరర్ దాడులకు మూలకారుకులు. ముంబై మారణకాండ లాంటి ఘటనలకు కారకుడైన హాఫీజ్ సయీద్.. టెర్రరిస్టులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించి పోషిస్తున్నట్లు అనుమానాలు ఉన్నాయి. గత కొంతకాలంగా ఈ టెర్రరిస్టు బృందం కశ్మీర్ లోయలో క్రియాశీలకంగా ఉన్నట్టు నిఘా వర్గాలు చెబుతున్నాయి. గతేడాది సోనమార్గ్, బూతాపత్రీ, గండేర్బల్ దాడుల్లో ఈ బృందమే పాలు పంచుకుంది. గత అక్టోబర్‌లో బూతాపత్రిలో జరిగిన దాడిలో ఇద్దరు ఆర్మీ జవాన్లు సహా మొత్తం నలుగురు మృతి చెందారు. అదే నెలలో సోనామార్గ్ టెన్నెల్ కార్మికులను టార్గెట్ చేస్తూ జరిగిన దాడిలో ఆరుగురు కార్మికులతో పాటు ఓ డాక్టర్ కూడా కన్నుమూశారు. అయితే, గత డిసెంబర్‌లో ఈ టెర్రరిస్టు బృందానికి చెందిన జునైద్ అహ్మద్ భట్ అనే లష్కర్ ఉగ్రవాదిని భద్రతా దళాలు మట్టుపెట్టాయి. మిగిలిన వారు ఎలాగోలా తప్పించుకుని, సమీప అడవుల్లోకి పారిపోయారు. భారీ దాడి చేశాక ఈ ఉగ్రమూకలు అండర్‌గ్రౌండ్‌లోకి వెళ్లిపోతాయని నిఘా వర్గాలు చెబుతున్నాయి. పాకిస్థానీ హ్యాండర్ల నుంచి తదుపరి ఆదేశాలు అందే వరకూ అక్కడి అడవుల్లోనే తలదాచుకుంటారని తెలిపాయి. తాజా దాడిలో పాల్గొన్న ఊగ్రవాదులు ఎల్‌ఈటీ చీఫ్ హాఫీజ్ సయీద్‌తో పాటు అతడి ముఖ్య అనుచరుడు నియంత్రణలోని వారే అని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. వీరికి పాక్ మిలిటరీతో పాటు- ఐఎస్ఐ నుంచి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అంది ఉండొచ్చని అనుమానిస్తున్నాయి. బైసరన్ లోయలో మూడు ప్రాంతాలను టార్గెట్ చేసుకున్న ఉగ్రమూకలు ఒక్కసారిగా విరుచుకుపడ్డారు. పోలీసుల కథనాల ప్రకారం, ఓ ప్రాంతంలో ఐదు మందిని, మరో మైదాన ప్రాంతంలో ఇద్దరిని, లోయ సరిహద్దు వద్ద మిగతా వారిని ఉగ్రవాదులు బలి తీసుకున్నారు. ఫెన్సింగ్ దాటి పారిపోగలిగిన వారు ఈ దాడి నుంచి తప్పించుకోగలిగారు. మరోవైపు, దాడికి పాల్పడిన వారి రేఖాచిత్రాలను జమ్మూ కశ్మీర్ పోలీసులు విడుదల చేశారు. వీరిలో ఇద్దరు పాకిస్థానీలు కాగా మరొకరు స్థానిక అనంత్‌నాగ్ జిల్లా వాస్తవ్యుడు. నిందితుల ఆచూకీ చెప్పిన వారికి రూ.20 లక్షల నజరానాను కూడా



పోలీసులు ప్రకటించారు. సమీప అడవుల్లో ఉగ్రవాదులు తలదాచుకున్న స్థావరాలను గురువారం భద్రతా దళాలు గుర్తించాయి. వారి జాడ కనిపెట్టేందుకు భద్రతా దళాలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ క్రమంలో భారత్-పాకిస్తాన్ మధ్య యుద్ధ మేఘాలు అలుముకుంటున్నాయి. భౌతికమైన దాడులే కాకుండా పాక్ గుండెను దెబ్బతీసేలా చర్యలకు భారత్ పూనుకుంది. సింధునదీ జలాల నిలిపివేత ఇందులో ప్రధానమైనదని చెప్పాలి. ఎందుకంటే జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడిలో పాకిస్తాన్ పాత్ర స్పష్టంగా కనిపిస్తోంది. లష్కరే తోయిబా అనుబంధ ఉగ్రసంస్థ టీఆర్ఎఫ్ ఉగ్రవాదుల కాల్పుల్లో 26 మంది టూరిస్టుల మరణించారు. దీంతో ప్రజలు పాకిస్తాన్‌పై ప్రతీకారం తీర్చుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే అరేబియా సముద్రంలోకి భారత నేవీ ఐఎన్ఎస్ విక్రాంత్ ప్రవేశించింది. ఇది ప్రస్తుతం పాకిస్తాన్ దిశలో ఉంది. భారత నేవీ సీ స్కిమ్మింగ్ టార్గెట్లను ఖచ్చితంగా ఛేదించే పరీక్షల్ని విజయవంతంగా నిర్వహించింది. ఇదిలా ఉంటే, మరోవైపు భారత వైమానిక దళం తన కీలకమైన సైనిక విన్యాసాలను చేపట్టింది. ఎక్సర్సైజ్ ఆక్రమన్ పేరు భారీ ఎత్తున సైనిక విన్యాసాలు నిర్వహించింది. గురువారం సెంట్రల్ సెక్టార్‌లో పెద్ద ఎత్తన వార్ గేమ్ ఎక్సర్సైజ్ నిర్వహించింది. పర్వతాలు, భూతల లక్ష్యాలను దాడి చేసే సామర్థ్యాలపై దృష్టి పెట్టింది. ఈ ఎక్సర్సైజ్‌లో రాఫెల్ యుద్ధ విమానాలు పాల్గొన్నాయి. ఇందులో లాంగ్ రేంజ్ దాడులు, శత్రు స్థావరాలపైన దాడుల వంటి వాటిని నిర్వహించాయి. వైమానిక దళాని చెందిన కీలక ఆస్తులు పలు వైమానిక స్థావరాల నుంచి తూర్పు వైపుగా తరలించినట్లు- తెలుస్తోంది. పంజాబ్ అంబాలాలో, పశ్చిమ బెంగాల్ హాషిమారాలో వైమానిక దళం రెండు రాఫెల్ స్క్వాడ్రన్లను మోహరించింది.

# పాక్‌లో ఉగ్రదాడులకు భారత్ ప్లాన్

- రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ సంచలన వ్యాఖ్యలు
- పాక్‌కు తిరిగి చేరుకుంటున్న పౌరులు

ఇస్లామాబాద్,ఏప్రిల్25(పద్మక్రాంతి):



పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్ పూర్తి యుద్ధానికి బదులుగా, విస్తృత ఉగ్రవాద దాడిని ప్లాన్ చేస్తోందని ఆరోపించారు.మా సమాచారం ప్రకారం, భారతదేశం పూర్తి యుద్ధానికి బదులుగా పాకిస్తాన్ అంతటా విస్తృత ఉగ్రవాద దాడులను ప్లాన్ చేస్తోంది. ఆ ఉగ్రవాద దాడుల్ని తిప్పికొట్టేందుకు మేము పూర్తిగా సిద్ధంగా ఉన్నాము. అయితే, అలా జరిగితే, అది ప్రతిఫలంగా ఉంటుంది. పాక్ పౌరులు సురక్షితంగా లేకుంటే, వారిపై దాడి జరిగితే, భారత పౌరులు సురక్షితంగా ఉండరు. భారత్ చేసిన దాడి కారణంగా ఒక్క పాకిస్తాన్ పౌరుడు మరణించినా, భారతదేశం భారీ మూల్యం చెల్లించేలా చేస్తాం అని ఆసిఫ్ అన్నారు. పాకిస్తాన్ తన సార్వభౌమాధికారం, భద్రతకు ఏదైనా ముప్పు కలిగితే దృఢమైన ప్రతిస్పందన ఎదుర్కుంటారని భారత్‌కి వార్నింగ్ ఇచ్చింది. భారత్ రాజకీయ ఎజెండానున ముందుకు తీసుకెళ్లడానికి పహల్గామ్ వంటి సంఘటనల్ని వాడుకుంటుందని పాకిస్తాన్ జాతీయ భద్రతా కమిటీ- సమావేశం తర్వాత ఒక ప్రకటనలో పేర్కొంది. సింధు జలాల ఒప్పందం రద్దుని యుద్ధ చర్యగా పాకిస్తాన్ అభివర్ణించింది. పహల్గామ్ ఉగ్ర దాడి జరిగిన తర్వాత పాకిస్తాన్ లోలోపల భయపడుతూనే, భారత ప్రతీకారాన్ని ఎదుర్కోవడానికి సిద్ధమవుతోంది. ఇప్పటికే ఎల్‌ఓసీ వద్ద పాకిస్తాన్ తన సైన్యాన్ని మోహరించింది. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ నేతృత్వంలో ఉన్నతస్థాయి సమీక్ష జరిగింది. దీని తర్వాత, భారత్‌పై ప్రతీకార చర్యలకు పాల్పడింది. భారత విమానాలకు పాకిస్తాన్ తన గగనతలాన్ని మూసేయడంతో పాటు- ద్వైపాక్షిక ఒప్పందాలను నిలిపేస్తున్నట్లు, వాణిజ్యాన్ని నిలిపేస్తున్నట్లు ప్రకటించింది. ఇదిలా ఉంటే,భారత్‌లో పర్యటిస్తున్న అనేక మంది పాకిస్థాన్ జాతీయులు పంజాబ్‌లోని అటారీ వాఘా సరిహద్దు గుండా తమ దేశానికి తిరుగు ప్రయాణమయ్యారు. పహల్గాంలో 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు పొట్టనబెట్టుకున్న తర్వాత సార్క్ వీసా పథకం ద్వారా భారత్‌లో పర్యటిస్తున్న పాక్ వాసుల్ని 48 గంటల్లోగా తిరిగి తమ దేశానికి వెళ్లిపోవాలని కేంద్ర ప్రభుత్వం కోరిన విషయం తెలిసిందే. దీంతో వివిధ కారణాల దృష్ట్యా భారత్‌లో పర్యటిస్తున్న పాక్ జాతీయుల్లో కొందరు గురువారం అటారీ-వాఘా సరిహద్దు గుండా వెనక్కు వెళ్లిపోయారు. తమ బంధువులను కలుసుకునేందుకు 45 రోజుల వీసా గడువుపై భారత్‌కు వచ్చామని, ఉగ్రదాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని కరాచీకి చెందిన ఓ కుటుంబం తెలిపింది. కేంద్ర ఆదేశాల మేరకు బుధవారం అధికారులు అటారీ- వాఘా సరిహద్దును మూసివేశారు.

# ఉపప్రధాని ఇషాక్‌దార్ వ్యాఖ్యలు అమానుషం

టెర్రరిజాన్ని పోషించేదిగా ఉన్నాయి
క్రికెటర్ డానిష్ కనేరియా పోస్ట్

లాహోర్,ఏప్రిల్25(పద్మక్రాంతి):



జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం ఘటనపై పాకిస్థాన్ ఉప ప్రధాని ఇషాక్ దార్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు విమర్శలకు దారితీశాయి. ఉగ్రవాదులను 'స్వాతంత్య్ర సమరయోధులు' అంటూ పిచ్చి ప్రేలాపనలు చేశారు. దీనిపై ఆ దేశ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించాడు. ఇప్పటికే పాక్ ప్రధాని మౌనంగా ఉండటంపై ప్రశ్నల వర్షం కురిపించిన సంగతి తెలిసిందే.

పాకిస్థాన్ ఉప ప్రధాని ఉగ్రవాదులను ఫ్రీడమ్ ఫైటర్స్ అంటూ సంబోధించారు. ఇది అవమానకరమే కాకుండా.. ఉగ్రవాదానికి మేం మద్దతిస్తున్నాం, ప్రోత్సహిస్తున్నామంటూ బహిరంగంగా అంగీకరించినట్లు- అయిందని డానిష్ పోస్టు పెట్టాడు. ఇప్పటికే పాకిస్థాన్ ఉగ్రవాదులను కాపాడటంతోపాటు ఆశ్రయం కల్పించడంపై డానిష్ సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తూనే ఉన్నాడు. తాను పాక్ లేదా ఇక్కడి ప్రజలకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయడం లేదని స్పష్టంచేశాడు. నేను ఇక్కడ పాకిస్థాన్ లేదా దేశ ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడటం లేదు. ఉగ్రవాదం చేతిలో పాక్ తీవ్రంగా బాధపడుతోంది. శాంతికోసం నిలబడే నాయకత్వం అవసరం ఉంది. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించేవారు కాదు. నేను గర్వంగా పాక్ క్రికెట్ జెర్సీని ధరించా. మైదానంలో నా చెమటను చిందించా. చివరికి నన్ను ట్రీట్ చేసిన విధానం కూడా పహల్గాం బాధితులకు భిన్నంగా లేదు. హిందువుగా ఉన్నందుకే లక్ష్యంగా మారా. ఉగ్రవాదాన్ని సమర్థించేవారు సిగ్గుపడాలి. హంతకులను రక్షించేవారు సిగ్గుపడాలి. నేనెప్పుడైనా మానవత్వం, వాస్తవం వైపే నిలబడతా. పాకిస్థాన్ ప్రజలు కూడా ఇలానే ఉంటారని భావిస్తున్నా. వారిని తప్పుదోవ పట్టించొద్దని సుదీర్ఘమైన పోస్టు పెట్టాడు. జమ్మూకశ్మీర్‌లో చోటుచేసుకున్న ఉగ్రదాడి ఘటనపై పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్ స్పందించకపోవడంపై ఆ దేశ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా విమర్శలు గుప్పించాడు. ప్రధాని షరీఫ్‌కు వాస్తవం తెలుసంటూ వ్యాఖ్యానించాడు. ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్నట్లు పేర్కొన్నాడు.

# న్యూయార్క్ టైమ్స్ పైత్యం

- పహల్గాం వార్త ప్రజెంటేషన్‌లో తప్పిదం
- తీవ్రంగా తప్పుపట్టిన అమెరికన్ ప్రభుత్వం

వాషింగ్టన్,ఏప్రిల్25(పద్మక్రాంతి):

పహల్గాం ఉగ్రదాడిపై అమెరికా పత్రిక న్యూయార్క్ టైమ్స్ కవరేజీని అక్కడి ప్రభుత్వం తీవ్రంగా తప్పుపట్టింది. 'హౌస్ ఫారెన్ అఫైర్స్ కమిటీ- మెజార్టీ' ఎక్స్ హ్యాండిల్‌లో ఈ మేరకు పోస్టు చేసింది. వాస్తవానికి ఆ పత్రిక ప్రచురించిన పహల్గాం ఘటన వార్తలో.. దాడి చేసిన వారిని 'టెర్రరిస్టు'లుగా కాకుండా తప్పుదోవ పట్టించేలా 'మిలిటెంట్లు'గా చిత్రీకరిస్తూ శీర్షికను పెట్టింది. అంతేకాదు వార్తలో కూడా మిలి-టె-ంట్లు-, గన్‌మెన్‌లు అని రాసుకొచ్చింది. అలాగే ఇది ఓ సాధారణ కాల్పుల ఘటనలా రాసింది. ఈ వార్త క్లిప్పింగ్‌ను ఎర్రటి అక్షరాలతో సరిచేసిన 'హౌస్ ఫారెన్ అఫైర్స్ కమిటీ- మెజార్టీ' ఎక్స్‌లో పోస్టు చేసింది. హేయ్ న్యూయార్క్ టైమ్స్. నీకోసం ఈ తప్పు మేము సరిచేశాము. ఒక్క ముక్కలో చెప్పాలంటే ఇది 'ఉగ్రదాడి'. ఏది ఏమైనప్పటికీ భారత్ లేదా ఇజ్రాయెల్‌లో ఉగ్రవాదం విషయానికి వచ్చేసరికి న్యూయార్క్ టైమ్స్ నిజాలను మాయం చేస్తుందని ఘాటుగా వ్యాఖ్యానించింది. ఇదిలావుంటేభారత్‌పై అమెరికా విదేశాంగశాఖను ప్రశ్నించి.. ఏదైనా వ్యాఖ్యలు చేయిద్దామని ప్రయత్నించిన పాక్ జర్నలిస్టుకు భంగపాటు ఎదురైంది. దీనికితోడు పహల్గాం దాడి విషయంలో వాషింగ్టన్ న్యూదిల్లీకి ఎంత అండగా ఉందో చెప్పే ఘటన మరొకటి చోటు-చేసుకొంది. భారత్-పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తత నెలకొనడంపై అమెరికా విదేశాంగ ప్రతినిధి టామ్మీ బ్రూస్‌ను ఓ పాక్ జర్నలిస్టు అడిగాడు. దీనికి ఆమె స్పందిస్తూ.. నేను దానిపై ఎటువంటి వ్యాఖ్యలు చేయను. మనం ఇంకో సబ్జెక్టు మాట్లాడుకుందాం. ఇప్పటికే అధ్యక్షుడు ట్రంప్, మంత్రి మార్కో రూబియో మాట్లాడారు. అందుకే ఆ విషయంపై నేను మాట్లాడను. చనిపోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తాను. క్షతగాత్రులు వేగంగా కోలుకోవాలని ఆకాంక్షిస్తాను. ఈ హీనమైన దాడికి పాల్పడిన వారికి శిక్ష పడాలని కోరుకుంటాను అని పేర్కొన్నారు. ఇక ఈ దాడి వెనక పాక్ హస్తం ఉందని భావిస్తున్నారా.. ఉద్రిక్తతలను తగ్గించడానికి ప్రయత్నిస్తారా అన్న ప్రశ్నలకు కూడా ఆమె స్పందించారు. పరిస్థితులు వేగంగా మారుతున్నట్లు మనం చూస్తున్నాం. వాటిని చాలా జాగ్రత్తగా గమనిస్తున్నాం. జమ్మూకశ్మీర్‌పై ఎటువంటి పొజిషన్ తీసుకోలేదని వ్యాఖ్యానించారు. ఈ దాడిపై తన సోషల్ మీడియా ట్రూత్‌లో ట్రంప్ తొలిరోజే పోస్టు చేశారు. కశ్మీర్ ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది. తీవ్రవాదానికి వ్యతిరేకంగా భారత్‌కు అమెరికా మద్దతుగా నిలుస్తుంది. మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా. గాయపడినవారు త్వరగా కోలుకోవాలి. ప్రధాని మోదీ, భారత ప్రజలకు మా సంపూర్ణ మద్దతు ఉంటుందని ట్రంప్ పేర్కొన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
తెలుగు దినపత్రిక

## ధాన్యం కొనుగోలులో
# తీవ్ర నిర్లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

హరీశ్‌రావు అన్నారు. రుణమాఫీ చేస్తామని చెప్పి సగం మందికి చేయలేదని.. రైతు బంధుని వానకాలంలో ఎగ్గొట్టి యాసంగిలో రెండు మూడు ఎకరాలకే ఇచ్చారని తెలిపారు.అకాల వర్షాలు, వడగండ్ల వానల భయంతో రైతులు కల్లాల్లోనే ధాన్యాన్ని దళారులకు అమ్ముకునే దుస్థితి నెలకొందని హరీశ్‌రావు అన్నారు. గతేడాది వానాకాలంలో మొత్తం 1 లక్షా 53 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరిస్తామని చెప్పి, కేవలం 52 వేల మెట్రిక్ టన్నులే సేకరించగలిగిందని అన్నారు. మిగతా 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని బయటకు వదిలేసిందని.. అంటే మూడొంతుల్లో ఒక వంతు మాత్రమే కొనుగోలు చేయగలిగిందని అన్నారు. రెండొంతుల ధాన్యాన్ని రైతులు తక్కువ ధరకు అమ్ముకున్నారని చెప్పారు. యాసంగి పంటకు కూడా ప్రభుత్వంలో అదే నిర్లక్ష్యం కనబడుతోందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షాలు, గాలి దుమారం వల్ల మూడు నాలుగు లక్షల ఎకరాల్లో పంట దెబ్బతిన్నది. అందుకు ఎకరాకి 20 వేల రూపాయలను ఇన్‌పుట్ సబ్సిడీగా ఇవ్వాలని డిమాండ్ చేశా-రు. తక్షణమే జిల్లా కలెక్టర్ల ద్వారా నివేదిక తెప్పించుకొని రైతులను ఆదుకోవాలన్నారు. నంగునూరు మండలం పాలమాకుల వద్ద కొనుగోలు కేంద్రంలో వడ్లు కొని వారం అయినా ఇంకా రైతులకి డబ్బులు ఇవ్వలేదని హరీశ్‌రావు మండిపడ్డారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏమో 48 గంటల్లో రైతులకు డబ్బులను అకౌంట్‌లో వేస్తున్నామని హైదరాబాద్‌తో చెబుతారని అన్నారు. గన్నీ బ్యాగులు నాణ్యంగా లేకపోవడం వల్ల హమాలీలకు ఇబ్బందిగా ఉందని.. తూకంలో క్వింటాకి రెండు కిలోలు తరుగు తీస్తున్నారని మండిపడ్డారు. అటు- అకాల వర్షాలు, ఇటు- రైతు బంధు, మద్దతు ధర రాక ఇబ్బందులు పడుతున్న రైతాంగాన్ని వెంటనే ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## జేబులు నింపుకునేందుకే కాళేశ్వరం

మొదటి పేజీ తరువాయి

నింపుకునేందుకు కట్టారు అంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్‌డీఎస్‌ఏ రిపోర్టు రావడంతో బీఆర్ఎస్‌పై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇచ్చిన నివేదికను చూసి బీఆర్ఎస్ నేతలు సిగ్గు పడాలంటూ మండిపడ్డారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నామని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారని.. ఎన్‌డీఎస్‌ఏ నివేదిక చూసి బీఆర్ఎస్ సిగ్గుపడాలన్నారు. 'మీరే డిజైన్ చేశారు.. మీరే కట్టారు.. మీరుండగానే కూలిపోయింది' అని తెలిపారు. మేడిగడ్డ సుందిళ్ళ నిరుపయోగంగా ఉన్న రికార్డు స్థాయిలో పంటలు పండాయని తెలిపారు. అబద్ధాలు తప్పులపై బతకాలని బీఆర్ఎస్ అనుకుంటోందని.. అది కుదరదని స్పష్టం చేశారు. నిర్మాణం చేసిన వాళ్ళు.. చేయించిన వాళ్ళు రైతులకు ద్రోహం చేశారని ఆరోపించారు. ఎన్‌డీఎస్‌ఏను రేవంత్ రెడ్డినో.. నేనో వేసింది కాదు. దేశంలో బెస్ట్ ఎక్స్‌పర్ట్స్ ఎన్‌డీఎస్‌ఏలో ఉన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడే ఎన్‌డీఎస్‌ఏ వచ్చిందని చెప్పుకొచ్చారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నాము అని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారు..కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.

## కొల్లేరు సరిహద్దులపై మరోసారి పరిశీలన

మొదటి పేజీ తరువాయి

నేపథ్యంలో కొల్లేరు ప్రస్తుత స్థితిపై నివేదిక అందించాలని సీఈసీకి ఆదేశాలు ఇచ్చింది. ఏపీ వెట్ ల్యాండ్ స్టేట్ అథారిటీ సుప్రీంకోర్టు ఆదేశాలను సరిగా అమలు చేస్తున్నారో లేదోనని నివేదిక ఇవ్వాలని చెప్పింది. కొల్లేరు సరిహద్దులను పరిశీలించాలి, నేషనల్ వైల్డ్ లైఫ్ బోర్డు స్టాండింగ్ కమిటీ- తీర్మానాలను, కొల్లేరు సరిహద్దులపై ఆర్ సుకుమార్ కమిటీ- ఇచ్చిన నివేదికను పరిశీలించి సమస్యను పరిగణలోకి తీసుకొని పరిష్కరించాలని సూచించింది. వన్యప్రాణుల సంరక్షణ చట్టంకు అనుగుణంగా కొల్లేరు వన్యప్రాణుల అభయారణ్యం నోటిఫై చేశారా ? కొల్లేరులో ఉన్న ప్రైవేటు భూయజమానుల హక్కులను ఎలా సెటిల్ చేశారు. 12 వారాల్లోగా సుప్రీంకోర్టులో నివేదిక అందజేయాలని ఆదేశాలు జారీ చేసింది.

## సింధు జలాలు ఆపేస్తే మీ ఊపిరి ఆపేస్తాం

మొదటి పేజీ తరువాయి

పీఎం మోదీ టార్గెట్ గా పిచ్చి ప్రేలాపనలు చేశాడు. సింధు జలాలను ఆపేస్తే, మీ ఊపిరాపేస్తామంటూ ఉన్మాదపు ప్రేలాపనలు పేలాడు. ఇటీవల జరిగిన పహల్గాం ఉగ్రదాడి వెనుక కూడా 26/11 ముంబయి దాడుల మాస్టర్ మైండ్.. హాఫీజ్ సయీద్ హస్తం ఉన్నట్టు- గుర్తించిన సంగతి తెలిసిందే. హాఫీజ్ ముహమ్మద్ సయీద్ పాకిస్తానీ తీవ్రవాది. లష్కర్-ఇ-తోయిబా వ్యవస్థాపకుడు. ఈ ఉగ్ర సంస్థ ప్రధానంగా పాకిస్తాన్ నుండి పనిచేస్తోంది.ఈ విభాగానికి తొలినాళ్లలో షేక్ సాజిద్ గుల్ సుప్రీం కమాండర్‌గా, చీఫ్ ఆపరేషనల్ కమాండర్‌గా బాసిత్ అహ్మద్ దార్ వ్యవహరించారు. ఆ తర్వాత నుంచి లష్కరే చీఫ్ హాఫీజ్ సయ్యద్ కనుసన్నల్లోనే నడుస్తోంది. డిప్యూటీ హెడ్‌గా సైఫుల్లా వ్యవహరిస్తున్నారు. ఈ ఇరూ పాక్ నుంచే ఎల్ఈటీ కార్యకలాపాలను నడిపిస్తున్నారనే అభియోగాలు ఉన్నాయి. పాక్ సైన్యం, ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ టీఆర్ఎఫ్ గ్రూపులకు సైద్ధాంతికపరమైన మద్దతు మాత్రమే కాదు.. అన్నిరకాలుగా మద్దతు ఇస్తున్నాయని భారత గూఢచార సంస్థలు నిగ్గుతేల్చాయి.

## శాంతిభద్రతలపై రాజీలేదు

మొదటి పేజీ తరువాయి



పని చేస్తున్నామన్నారు. పిఠాపురం నియోజకవర్గంలో రూ.100 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. రైతులకు వ్యవసాయ పనిముట్లు, మహిళలకు కుట్టు-మిషన్లు పంపిణీ చేశారు. పిఠాపురంలో 100 పడకల ఆస్పత్రికి పునాదిరాయి వేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల కాలంలో పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధికి రూ.100 కోట్లు- మంజూరు చేశామన్నారు. 30 పడకల ఆస్పత్రిని 100 పడకలకు పెంచుతున్నట్లు- చెప్పారు. సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.

# ముగిసిన చంద్రమౌళి అంత్యక్రియలు

మొదటి పేజీ తరువాయి





## అంతిమయాత్రలో పాల్గొన్న మంత్రులు

## ఉగ్రవాద చర్యలను తుదముట్టించాలన్న హోంమంత్రి

**విశాఖపట్టణం,ఏప్రిల్ 25(పద్మక్రాంతి):**

పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన విశాఖ వాసి చంద్రమౌళి అంతిమయాత్రలో హోంమంత్రి అనిత, మంత్రి సత్యకుమార్, కూటమి నేతలు పాల్గొని నివాళులర్పించారు. ఉగ్రవాదుల చర్యను పార్టీలు, కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కలిసికట్టుగా పనిచేయాలన్నారు. చంద్రమౌళి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటు-ంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో 25 మంది భారతీయులు కాగా, ఒకరు నేపాల్‌కి చెందిన వ్యక్తి. ఈ దాడిలో 25 మంది భారతీయులలో ఇద్దరు తెలుగు వ్యక్తులు కూడా ఉన్నారు. నెల్లూరులోని కావలికి చెందిన మధు-సూదన్ రావు, విశాఖపట్నానికి చెందిన చంద్రమౌళి ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో బాధిత కుటుంబానికి ప్రభుత్వ అండగా ఉంటుందని మంత్రి సత్యకుమార్ హామీ ఇచ్చారు. విశాఖపట్నానికి చెందిన రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి చంద్రమౌళి ఇంటికి వెళ్లి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. చంద్రమౌళి కుటుంబం ఈ ఘటనను తలచుకుని తీవ్రంగా విలపించింది. మంత్రి వారిని ఓదార్చి, ప్రభుత్వం వారి పక్షాన నిలుస్తుందని ధైర్యం చెపా-ఏరు. పహల్గామ్ ఘటనపై మాట్లాడుతూ... ఏకతాటిపై నిలబడాల్సిన సమయం ఇది అని, టెర్రరిజానికి మతం లేదన్నారు. కానీ.. పహల్గామ్ ఘటనలో మాత్రం హిందువులను టార్గెట్ చేసి చంపారన్నారు. కల్మా చదవమన్నారని, రాదని చెప్పిన వారిని మోకాళ్లపై కూర్చోబెట్టి బుల్లెట్లు దింపారని బాధితులు చెబుతుంటే బాధాకరంగా అనిపించిదని ఆయన తెలిపారు. అమానుషంగా చంపారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు తమ బాధను తను చెప్పుకున్నప్పుడు నోటివెంట మాటలు రాలేదని ఆయన అన్నారు. ఇది అందరి బాధ్యత అని, ఇది పూర్తి ఖండించాల్సిన విషయమన్నారు. పార్టీలకు అతీతంగా ఈ మారణ హోమాన్ని ముక్తకంఠంతో వ్యతిరేకించాలన్నారు.

## శుభం ద్వివేది కుటుంబానికి యోగి పరామర్శ

మొదటి పేజీ తరువాయి

జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. కుటుంబసభ్యులతో కలిసి సరదాగా విహార యాత్రకు వచ్చిన వారికి విషాదమే మిగిలింది. ఉగ్రదాడిలో చనిపోయిన వారిలో కాన్పూర్‌కు చెందిన శుభం ద్వివేది ఒకరు. భార్యతో కలిసి శుభం వివాహరయాత్రకు పహల్గామ్‌కు వచ్చి ఉగ్రతూటాలకు బలయ్యారు. శుభంకు రెండు నెలల క్రితమే వివాహం జరిగింది. విహహం జరిగి, ఎంతో మంచి భవిష్యత్ ఉన్న శుభం.. ముష్కరుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోవడం ప్రతిఒక్కరినీ కలిచి వేసింది. అలాగే యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కూడా తీవ్ర భావోద్వేనికి గుర-య్యారు. కన్నీరు పెట్టు-న్నారు. యోగి ఆదిత్యనాథ్‌కు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.ఉగ్రమూకల దాడిలో అమరుడైన శుభం ద్వివేది కుటుంబాన్ని పరామర్శించేందుకు యూపీ సీఎం యోగి వెళ్లారు. సీఎంను చూడగానే శుభం భార్య ఐష్ణయ కన్నీరుమున్నీరుగా విలపించారు. శుభం తండ్రిని ముఖ్యమంత్రి ఓదార్చారు. తప్పుకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. శుభం తల్లిదండ్రులకు ఆయన ఒక్కడే సంతానమని, రెండు నెలల క్రితమే వివాహం జరిగినట్లు చెప్పారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అలాగే శుభం కుటుంబ సభ్యులకు సీఎం యోగి సానుభూతిని తెలియజేశారు.కాగా.. శుభం ఇంటికి సీఎం యోగా వెళ్లగానే అక్కడ ఒక ఉద్వేగభరితమైన వాతావరణం నెలకొంది. సీఎంను చూడగానే శుభం కుటుంబసభ్యులు కంటతడి పెట్టుకున్నారు. ఈ సందర్భంగా శుభం భార్య చెప్పిన మాటలతో ముఖ్యమంత్రి యోగి కూడా చలించిపోయారు. 'ఉగ్రమూకల దాడిలో నా భర్త మరణించాడు.. సార్ మేము ప్రతీకారం తీర్చుకోవాలని అనుకుంటున్నాం' అంటూ కన్నీరు పెట్టుకుంటూ ఐష్ణయ చెప్పిన మాటలతో యూపీ సీఎం కూడా తనను తాను నియంత్రించుకోలేకపోయారు. అన్ని విధాలుగా ఆదుకుంటామని.. తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. యూపీ సీఎం యోగి.. శుభం ఇంటి నుంచి కన్నీరు పెట్టుకుంటూ వెళ్తున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియోను చూసి నెటిజన్లు కూడా భావోద్వేగానికి గురవుతున్నారు. ఇక.. శుభం ద్వివేది అంత్యక్రియలు గురువారం ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో నిర్వహించారు. దేవోరి ఘాట్‌లో వేలాది మంది ప్రజలు శుభంకు కన్నీటితో వీడ్కోలు పలికారు.

# కాశ్మీర్‌లో ఆర్మీ ఆపరేషన్

మొదటి పేజీ తరువాయి

గుర్తించడంతో ఎన్‌కౌంటర్ మొదలైంది. తొలుత ఓ ఉగ్రవాది గాయపడ్డాడు. ఆ తర్వాత భద్రతా దళాల్లోని అధికారి బాడీగార్డులకు తూటాలు తాకాయి. ఈక్రమంలో అల్తాఫ్‌ను మట్టు-బెట్టాయి. ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది కశ్మీర్‌లో అడుగుపెట్టిన వేళ ఈ ఎన్‌కౌంటర్ చోటు-చేసుకోవడం గమనార్హం. పహల్గాంలో ఉగ్రదాడి వెనక లష్కరే చీఫ్ హాఫీజ్ సయీద్ పాత్ర నేరుగా ఉన్నట్లు- దర్యాప్తు బృందాలు గుర్తించాయి. కశ్మీర్‌లో చురుగ్గా పనిచేస్తున్న మాడ్యూల్‌ను అతడే స్వయంగా నియంత్రిస్తున్నట్లు- గుర్తించారు. దీనిలో అత్యధిక మంది విదేశీ ఉగ్రవాదులు, కొందరు మాత్రమే స్థానికులు ఉండేటట్లు- చూసుకొన్నారు. వీరికి అండగా క్షేత్రస్థాయిలో సమాచార సేకరణ, లాజిస్టిక్స్, దాక్కొనేందుకు ప్రదేశాలు ఏర్పాటు-చేసేందుకు కొందరు స్థానికులు పనిచేసేవారు. ఈ ఉగ్రబృందం కొన్నేళ్ల నుంచి ఇక్కడ చాలా దాడుల్లో పాల్గొంది. గత రెండేళ్లలో జరిగిన సోనమా-ర్గ్, బూటపత్రి, గందర్బాల్ జరిగిన హైప్రొఫైల్ దాడుల్లో కూడా ఇవి పాల్గొన్నాయి. గతేడాది అక్టోబర్‌లో బూటపత్రిలో ఇద్దరు ఆర్మీ సిబ్బందిని హత్య చేసింది. అదే నెలలో సోనమార్గ్ సొరంగంలో పనిచేస్తున్న ఆరుగురు కార్మికులను కాల్చిచంపింది. ఈ ఉగ్ర బృందంలో కీలక సభ్యుడైన జునైద్ అహ్మద్ భట్ డిసెంబర్‌లో భద్రతా దళాలు దాచిగామ్ వద్ద ఎన్‌కౌంటర్ చేశాయి. మిగిలిన ఉగ్రవాదులు పారిపోయారు. ఆ తర్వాత ఈ బృందం చాలాకాలం అడవుల్లో ఎవరి కంటా పడకుండా గడిపింది.

ఈ బృందం నేరుగా హాఫీజ్ సయీద్, అతడి డిప్యూటీ- సైఫుల్లా నుంచే ఆర్డర్లు తీసుకొనేది. ఇం-టె-లిజెన్స్ బృందాల అంచనాల ప్రకారం వీరికి భావజాలంతోపాటు- ఇతర ఏర్పాట్లు- వ్యూహాత్మకంగా సలహాలు, సూచనలు పాక్ ఇం-టె-లిజెన్స్ ఏజెన్సీ, మిలిటరీ నుంచి వచ్చేవని తెలిపారు. ఈ ఉగ్ర మూక పహల్గాంలో మూడు ప్రదేశాల్లో అత్యధికమందిని చంపారు. తొలుత ఒకచోట ఐదుగురిని కాల్చగా.. మైదాన ప్రాంతంలో ఇద్దరిని.. పారిపోయేందుకు యత్నించిన వారిలో చాలామందిని కంచె వద్ద హత్య చేశా-రు. ఈ ఉగ్రమూకలో హాషీమ్ ముసా, అలిభాయ్ పాక్ జాతీయులు. ఈ మొత్తం బృందంలో ప్రతి సభ్యుడిపైనా ప్రభుత్వం రూ.20 లక్షల రివార్డ్‌ను ప్రకటించింది.

## దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం

మొదటి పేజీ తరువాయి



తప్పనిసరి అని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శుక్రవారం ఉద్ఘాటించారు. 'అది దుర్భర విషాదం. ఏమి జరుగుతోందో తెలుసుకుని, సాయం చేయడానికి ఇక్కడికి వచ్చాను. జమ్మూ కాశ్మీర్ ప్రజలు అందరూ ఈ భీకర దాడిని ఖండించారు. వారు దేశానికి పూర్తి మద్దతు ప్రకటించారు' అని రాహుల్ శ్రీనగర్‌లో విలేకరులతో చెప్పారు. శుక్రవారం ఉదయం శ్రీనగర్ చేరుకున్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ క్షతగాత్రుల గురించి వాకబు చేయడానికి బాదామిబాఘ్ కంటోన్మెంట్‌లో ఆర్మీ 92 బేస్ ఆసుపత్రిని సందర్శించారు. 'క్షతగాత్రుల్లో ఒకరిని పరామర్శించాను. తక్కినవారు వెనుకకు వెళ్లిపోయినందున వారిని కలుసుకోలేకపోయాను. కుటుంబ సభ్యులను కోల్పోయిన ప్రతి ఒక్కరికీ నా సానుభూతి. దేశం సంఘటితంగా నిలుస్తున్నదని ప్రతి ఒక్కరికీ తెలియాలని అనుకుంటు-న్నా' అని రాహుల్ చెపా-ఏరు. గురువారం ఢిల్లీలో జరిగిన అఖిల పక్ష సమావేశం గురించి రాహుల్ ప్రస్తావిస్తూ, మొత్తం ప్రతిపక్షాలు ఉగ్ర దాడిని ఖండించాయని, ప్రభుత్వానికి దన్నుగా ఉన్నాయని తెలిపారు. రాహుల్ జెకె లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాను, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను కూడా కలుసుకున్నారు. పహల్‌గామ్‌లో పరిణామాల గురించి ఆయనకు వారిద్దరు వివరించారు. 'మా పార్టీ వారికి మద్దతు ఇవ్వబోతున్నదని వారిద్దరికీ హామీ ఇచ్చాను' అని రాహుల్ తెలియజేశారు. రాహుల్ అంతకుముందు వర్తకుల ప్రతినిధివర్గాన్ని, విద్యార్థుల నాయకులను, పర్యాటక రంగానికి సంబంధించినవారిని కలుసుకున్నారు.

## సుప్రీంలో బోరుగడ్డకు
# చుక్కెదురు

### బెయిల్‌పై హైకోర్టులోనే తేల్చుకోవాలని సూచన

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 25(పద్మక్రాంతి):**

వైసీపీ నేత బోరుగడ్డ అనిల్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. బోరుగడ్డకు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం కోర్టు నిరాకరించింది. తనపై ఉన్న అన్ని కేసుల్లో బెయిల్ ఇవ్వాలని కోరుతూ బోరుగడ్డ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీనిపై శుక్రవారం సుప్రీంలో విచారణ జరిగింది. జస్టిస్ బి వి నాగరత్న నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. దీనిపై హైకోర్టులోనే తేల్చుకోవాలని సుప్రీం కోర్టు తేల్చిచెప్పింది. నకిలీ పత్రాలు సమర్పించి గతంలో బెయిల్ పొందినందుకు ఈ కేసును హైకోర్టే తేల్చుతుందని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో పాటు మంత్రి నారా లోకేష్, జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై అసభ్య పదజాలంతో దూషించిన కేసులో బోరుగడ్డను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించి ఇటీ-వల హైకోర్టు కొన్ని వ్యాఖ్యలు కూడా చేసింది. బోరుగడ్డను కొంతకాలం జైలులోనే ఉంచాలని, ఎలా ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారు అని ప్రశ్నించింది ధర్మాసనం. నకిలీ పత్రాలు సమర్పించి బెయిల్‌పై బయటకు వచ్చారంటూ బోరుగడ్డ బెయిల్ రద్దు చేయాలంటూ ఇటీవల పోలీసులు పిటిషన్ వేశారు. ఈ నేపథ్యంలో తనపై నమోదైన అన్ని కేసుల్లో బెయిల్ ఇవ్వాలంటూ బోరుగడ్డ అనిల్ సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. జస్టిస్ బి వి నాగరత్న నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణ జరిగింది. అయితే అంశాన్ని హైకోర్టులోనే తేల్చుకోవాలని, నకిలీపత్రాలు సమర్పించి గతంలో బెయిల్ పొందినందున ఈ కేసును హైకోర్టులోనే తేల్చుకోవడం మంచిదని సుప్రీం కోర్టు ధర్మాసనం అభిప్రాయపడుతూ బోరుగడ్డకు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. కాగా.. చర్చ్ స్థల వివాదంలో సీఐను బెదిరించారంటూ బోరుగడ్డపై కేసు నమోదు అయిన నేపథ్యంలో ఇటీవల అతడిని అనంతపురం కోర్టులో హాజరుపర్చారు. ఈ సందర్భంగా కోర్టు వద్ద బోరుగడ్డ సంచలన వ్యాఖ్యలు చేశారు. బెయిల్ కోసం తాను ఎలాంటి నకిలీ సర్టిఫికెట్లు- పెట్టలేదని, ఒరిజినల్ సర్టిఫికెట్‌నే ఇచ్చినట్లు- తెలిపారు. డాక్టర్ తనకు ఒరిజినల్ సర్టిఫికెట్ ఇచ్చారన్నారు. దీనిపై కోర్టులోనే నిజాలను తేల్చుకుంటానని చెప్పుకొచ్చారు. అవసరమైతే గూగుల్ టేక్ అవుట్ కూడా బయటకు తీసుకువస్తానని బోరుగడ్డ చెప్పడం సంచలనంగా మారింది.

## పోన్ ట్యాపింగ్ కేసులో వాదనలు

### మాజీ ఐజి ప్రభాకర్ రావుబెయిల్ పిటషన్‌పై విచారణ

**హైదరాబాద్,ఏప్రిల్25(పద్మక్రాంతి):**



తెలంగాణలో తీవ్ర చర్చ-నీయాంశమైన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఐజీ ప్రభాకర్‌రావు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. ఆయన తరఫున ప్రముఖ న్యాయవాది సి.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ప్రభాకర్‌రావు ప్రస్తుతం అమెరికాలో ఉన్నారని, ముందస్తు బెయిల్ ఇస్తే వెంటనే హైదరాబాద్ వస్తారని కోర్టుకు వివరించారు. ఆయన 30 ఏళ్లకు పైగా వివిధ హోదాల్లో పని చేశారని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ఆయన క్యాన్సర్‌తో బాధపడుతున్నారని వివరించారు. ఇదే కేసులో నిందితుడిగా ఉన్న శ్రవణ్‌రావు ముందస్తు బెయిల్ పొందారని, అందువల్ల ప్రభాకర్‌రావుకు కూడా ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. బెయిల్ ఇస్తే దర్యాప్తునకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నారని, రాజకీయ కక్ష సాధింపు చర్యగా ఫోన్ ట్యాపింగ్ కేసు పెట్టారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ సాక్ష్యాలను ధ్వంసం చేశారన్నది నిజం కాదని వాదించారు. పోలీసుల తరఫున సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. 65 ఏళ్ల వయ-సుందన్న సాకుతో ప్రభాకర్‌రావు దర్యాప్తు నుంచి తప్పించుకోలేరన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు- పూర్తి ఆధారాలు ఉన్నాయని, హార్డ్‌డిస్క్‌లను ధ్వంసం చేసి నీళ్లలో పడేసినట్లు దర్యాప్తులో తేలిందని లూథ్రా న్యాయ-స్థానానికి వివరించారు. ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయొద్దని కోరారు. ఇరువైపు వాదనలు విన్న న్యాయస్థానం.. తదుపరి విచారణను ఈనెల 29కి వాయిదా వేసింది.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

తెలంగాణ జాతిపిత కెసిఆర్ పాట విడుదల చేసిన

## తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్, గుంటకండ్ల జగదీష్ రెడ్డి



తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిశోర్ కుమార్ ఆధ్వర్యంలో రూపొందించిన తెలంగాణ జాతిపిత కేసిఆర్ పాటను బీఆర్ఎస్ రజతోత్సవం సందర్భంగా హైదరాబాద్ జూబ్లీహిల్స్ నందినగర్ నివాసంలో కల్వకుంట్ల తారక రామారావు మరియు మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నంద్యాల దయాకర్ రెడ్డి , పల్లా ప్రవీణ్ రెడ్డి , నేవూరి ధర్మేందర్ రెడ్డి , వల్లమల కృష్ణ ,పడాల సతీష్ , కల్లెట్లపల్లి శోభన్ బాబు, తెలంగాణ జాతిపిత కేసీఆర్ పాట రచన: మానుకోట ప్రసాద్, గానం: సంగీతం మిథున్, డిఓపి: అజయ్ కోడం ,సహకారం: మద్దెల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాలలో విజేత జూనియర్ కాలేజీ' సత్తా



పద్మక్రాంతి, ఏప్రిల్ 25, కూకట్ పల్లి, ప్రతినిధి.

తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాలలో విజేత జూనియర్ కాలేజీ' సత్తా చాటింది. కూకట్ పల్లి మియాపూర్ బ్రాంచ్ ల లోని ' జూనియర్ కళాశాలల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు.

రాష్ట్రంలో బై.పి.సి, ఎం.పి..సి మరియు, ఏం.ఇ.సి లో స్టేట్ ర్యాంక్ మరియు, అత్యధిక మార్కులు సాధించి, ఈ ఫలితాలలో అగ్రస్థానంలో నిలిచిన విద్యార్థులను డైరెక్టర్లు రమేష్ రాజు, కృష్ణం రాజు , నాగార్జున రావు లు విద్యార్థులను శాలువాతో సత్కరించారు.

ఈ సందర్భంగా డైరెక్టర్ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన ఈ విజయాలు చూస్తుంటే ఎంతో గర్వంగా ఉందన్నారు. ఇది విద్యార్థులు,వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కృషికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ ఈశ్వర్ రెడ్డి, గీత, మరియు విద్యార్థి విద్యార్థినిల తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

శంకర్ నాయక్ సహకారంతో

## ఎస్టీ కార్పొరేషన్ మోటర్లు



మాడుగుల,ఏప్రిల్25 (పద్మక్రాంతి)

మాడుగుల మండల కేంద్రంలో వాసవి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాడుగుల మాజీ వైస్ ఎంపీపీ శంకర్ నాయక్ సహకారంతో 2021 వ సంవత్సరంలో టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎస్టి కార్పోరేషన్ ద్వారా కాట్రాన్ తండా, కోర్ర తండా, గుడి తండా గ్రామాలలో ఉండే గిరిజనులకు 55 మంది లబ్ధిదారులకు మంజూరైనట్లు శంకర్ నాయక్ తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిలు లబ్ధిదారులకు 55 మోటర్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య...

పాపన్నపేట. ఏప్రిల్.25 (పద్మక్రాంతి)



గుర్తు తెలియని వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రం పాపన్నపేటలో శుక్రవారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపిన ప్రకారం...ఓ గుర్తు తెలియని వ్యక్తి పాపన్నపేట గ్రామ శివారులో ఓ చెట్టుకు ఉరి వేసుకొని ఉండటాన్ని శుక్రవారం అటుగా వెళ్లిన స్థానికులు గమనించారు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.వ్యక్తి వయస్సు సుమారు 30-40 ఏళ్ల మధ్య



ఉంటుందని ఒంటిపై కుంకుమ రంగు షర్టు, నలుపు గ్రే రంగు ప్యాంటు ధరించి ఉంది.సుమారు పది-పదిహేను రోజుల క్రితం ఉరి వేసుకొని మృతి చెంది ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. పంచనామా నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. సంబంధీకులు ఎవరైనా ఉంటే మెదక్ గ్రామీణ సీఐ రాజశేఖర్ రెడ్డి సెల్ 8712657916, ఎస్సై శ్రీనివాస్ గౌడ్ సెల్ 8712657920 ఫోన్ చేయాలని సూచించారు.

## చిల్వేర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన.



పద్మక్రాంతి, ఏప్రిల్ 25, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో / మిడ్జిల్:

మిడ్జిల్ మండలంలోని చిల్వేర్ గ్రామంలో శుక్రవారం మిషన్ భగీరథ ఏఈ రవితేజ, పంచాయతీ సెక్రటరీ ఖలీల్ ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈకార్యక్రమంలో మార్కెట్ డైరక్టర్ సత్యం, గ్రామ మాజీ ఎంపీటీసీ రాజారెడ్డి, నాగరాజు గౌడ్, తొంట మల్లేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, పార్టీ నాయకులు ఉన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవం





- రజతోత్సవ సభను విజయవంతం చేయాలి
- బిఆర్ఎస్ నాగారం మండల పార్టీ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య

నాగారం,తుంగతుర్తి ఏప్రిల్ 25(పద్మక్రాంతి ప్రతినిధి):

తుంగతుర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డా గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం శుక్రవారం నాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య ఆధ్వర్యంలో ఛలో వరంగల్ ఎల్కతుర్తి పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏప్రిల్ 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు. నాగారం మండలంలోని అన్ని గ్రామాల నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. పండుగవాతావరణం లో ప్రతిగ్రామంలో పార్టీ గద్దెలను అలంకరణ చేసుకొని బీఆర్ఎస్ పార్టీ జెండా ను ఆవిష్కరించిన తర్వాత నే ఎల్కతుర్తి సభకు బయలుదేరాలని, సభా ప్రాంగణానికి ఏప్రిల్ 27న సాయంత్రం 4:00గంటల లోపు చేరుకునే విధంగా బయలుదేరాలని, చరిత్ర లో ఎప్పటికీ నిలిచి పోయే ఎల్కతుర్తి సభకు అత్యధిక సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని తమ కర్తవ్యాన్ని నిర్వహించి రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండగాని అంబయ్య, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు ఈదుల కిరణ్ , బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి చిల్లర చంద్రమౌళి, పొదిల రమేష్ , దోమల బాలమల్లు, మంచినీళ్ల మహేందర్, ఈరేటి అంజి , మాజీ సర్పంచ్ లు యారాల నర్సింహా రెడ్డి , చిప్పలపల్లి సోమయ్య ,మల్యాల అశోక్, తీగుళ్ల ప్రశాంత్ , షేక్ నాగుల్ మీరా , గ్రామ శాఖ అధ్యక్షులు బండగొర్ల యల్లయ్య , కన్నెబోయిన మల్లేష్ ,కల్లెట్లపల్లి రాములు, ఈదుల అరుణ్, ఎలుక సైదులు,తరాల ఆంజనేయులు, రెడ్యా నాయక్, అనిల్, మట్టగజం వీరన్న, తీగుళ్ల యాదగిరి, వంగూరి మహేష్, కన్నెబోయిన కుమార్, దేవరకొండ మురళి ,బొమ్మగాని నాగయ్య,పందిరి సోమయ్య, పడిశాల శేఖర్,ఎర్ర అశోక్ ,ఆలకుంట్ల సంతు, బొజ్జ మల్లేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ కార్పొరేటర్ భర్త చేతుల్లో

# విక్రయానికి ప్రభుత్వ భూములు...!!

ఖాళీ జాగ కనిపిస్తే కబ్జాలు... రాత్రికి రాత్రే నిర్మాణాలు...

కాసులిస్తే ఖాళీ స్థలానికి ఇంటి నెంబర్లు....

సర్వేనంబర్ 63/1,68/28,38లో అధికార పార్టీ నాయకుడి భూదందా....

ప్రభుత్వ స్థల అక్రమాలపై జిల్లా కలెక్టర్,ఆర్డీఓనైనా స్పందిచేనా..?





మేడిపల్లి,పద్మక్రాంతి:

ఒక పేదవాడు ప్రభుత్వ భూమిలో పట్టా ఉండి గుడిసె వేస్తే ఉపేక్షించని అధికారులు,అధికార కాంగ్రెస్ మాజీ కార్పోరేటర్ భర్త,చోటా గ్యాంగ్ కనిపించిన ఖాళీ ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జా చేసి అమ్మకాలు సాగిస్తుండడం,వారిని ఏమి చేయలేక అధికారులు చేతులేత్తేయడంతో ఆడిందే ఆట..పాడిందే పాట. లక్షల రూపాయలకు అమాయక పేదలను టార్గెట్ చేస్తూ అమ్మకాలు సాగిస్తున్నారు.ఈ ఘటన ఎక్కడో కాదు నగరం నడిబొడ్డులో గల బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో కొందరు అధికార పార్టీ నాయకులు, ఆడింది ఆట పాడింది పాట అన్నట్టు ప్రభుత్వ భూములను కబ్జా చేస్తూ నిరుపేదలకు లక్షలాది రూపాయలకు అమ్ముకుంటు నయా భూ దందాను ప్రారంభించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వ-యంగా రాష్ట్రంలో ఒక్క అడుగు ప్రభుత్వ భూమి కూడా అక్రమణకు గురికాకుండా చూస్తామంటూ,ఎవరైనా ప్రభుత్వ భూములను ఆక్రమణకు ప్రయత్నిస్తే వారిపై హైడ్రా పీడీ యాక్ట్ నమోదు చేస్తామంటూ హెచ్చరిస్తున్నా అధికార పార్టీ మాజీ కార్పోరేటర్ భర్త,తన అనుచరులు మాత్రం తమనెవరేమీ చేయలేరని ప్రభుత్వ భూమిని మాయం చేసే పనిలో పడ్డారు.స్థానికంగా ఎవరైనా అడ్డు వస్తే గ్యాంగ్ లతో హల్చల్ చేస్తూ రెవిన్యూ, పోలీసులు మావారే దిక్కున్న చోటచెపుకొండని బెదిరింపులకు పాల్పతున్నారు.బోడుప్పల్ కార్పోరేషన్లోని సర్వేనంబర్ 63/1లో గతంలో టీడీపీ ప్రభుత్వ హయం నిరుపేదలకు ఇండ్ల పట్టాలు ఇవ్వడం జరిగింది. వాటిలో పేదలు ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నారు. ఇండ్ల పట్టాలు పోను కొంతమేర భూమి మిగిలినది.కార్పోరేషన్ ఏర్పడిన తర్వాత ప్లాట్లకు ధరలు రెక్కలు రావడంతో కొంతమంది అధికార పార్టీ చోటా నాయకులతో మాజీ కార్పోరేటర్ భర్త మిగిలిన ప్రభుత్వ భూమిపై కన్నేసి ఖాళీగా కనిపిస్తే అక్కడ పాగా వేస్తాడు.కాలం చెల్లిన పట్టాలను సృష్టించి కబ్జాలు చేసి రాత్రికి రాత్రే ఇండ్ల నిర్మాణం చేసి సున్నం వేసి, అమ్మి సొమ్ము చేసుకునే పనిలో మునిగిపోయారు.కట్టిన ఇండ్లను ఒక్కో ఇంటిని 10 నుండి 15 లక్షలకు పైగా అమాయక పేద ప్రజలకు అమ్ముకుంటున్నారనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. స్థానికుల ఫిర్యాదులు రావడంతో రంగంలోకి దిగిన రెవిన్యూ అధికారులు కూల్చిన వెంటనే రెవిన్యూ,పోలీసులకు భయపడకుండా అంతా మా వాళ్ళేనంటూ మళ్ళీ నిర్మాణాలు సాగిస్తారు. దీంతో రెవిన్యూ అధికారులు మేమేం చేయలేమంటూ చేతులెత్తేస్తున్నారు.ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే లాండ్ గ్రాబింగ్ కేసులు నమోదు చేయాల్సిన అధికారులకు అధికార బడా నేతలతో ఫోన్ చేయిస్తుండడంతో ఏమి చేయాలో తెలవక అక్రమార్కులకు వత్తాసు గా..

వారు తలొగ్గి పోలీస్ స్టేషన్లో తూతూ మంత్రంగా ఫిర్యాదులు చేసి చేతులు దులుపుకుంటున్నారు.దీంతో భూకబ్జాదారులు రెచ్చిపోయి ఫిర్యాదు చేసిన స్థానికులను చోటా నయీమ్ గ్యాంగ్ లతో కాలనీలో హల్చల్ చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. వినని వారిపై భౌతిక దాడులు చేయడానికి కూడా సిద్ధమే. ఇకనైనా వీరి ఆగడాలను ఆపి వీరికి వత్తాసు పలుకుతున్న వారిని,ప్రభుత్వ స్థలాల కబ్జాలను కలెక్టర్, ఆర్డీఓ, రెవిన్యూ స్పందించి చర్యలు తీసుకుంటారో లేదో చూడాలని ప్రజలు వేచి చూస్తున్నారు.

# భూ భారతి (ఆర్ఓఆర్ చట్టం) అవగాహన సదస్సు

- భూమి ఉన్న ప్రతి రైతు భూమి హక్కులను కాపాడేలా కష్టాలను తీర్చేలా చట్టం
- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు




అడ్డగూడూర్, తుంగతుర్తి ఏప్రిల్ 25 (పద్మ క్రాంతి ప్రతినిధి):

అడ్డగూడూరు మండల కేంద్రంలో శుక్రవారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి (రెవిన్యూ) అధ్యక్షతన జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి భూభారతి అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు మాట్లాడుతూ భూమి రికార్డుల వివరాలు తప్పుగా నమోదైనా, రికార్డులలో నమోదు కాకపోయినా, ప్రభుత్వం కొత్త భూ హక్కుల చట్టం భూభారతి(ఆర్ఓఆర్ చట్టం)తో భూ సమస్యలు సులభతరంగా పరిష్కరించుకోవచ్చని, ఇకపై భూ సమస్యలు ఉండవని భూభారతి చట్టం ద్వారా పరిష్కారం అవుతాయన్నారు.



జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ, అన్యాక్రాంతమైన భూములకు, ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములకు భూభారతి చట్టం ద్వారా భూహక్కులకు రక్షణ కల్పించడం జరుగుతుందన్నారు. భూ సమస్య ఉన్న ప్రతి రైతు వద్దకు భూ భారతి 2025 చట్టం ద్వారా రెవిన్యూ సిబ్బంది గ్రామాలకు వచ్చి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రతి రైతుకు ఆధార్ కార్డు మాదిరిగానే భూదార్ కార్డు ప్రభుత్వమే అందిస్తుందన్నారు. ముఖ్యంగా పేదలకు న్యాయం



జరుగుతుందన్నారు. అప్పీల్ వ్యవస్థ ఉండడం ద్వారా భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, వివిధ గ్రామాల ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
తెలుగు దినపత్రిక

# ఖబర్దార్ పాకిస్తాన్ ఉగ్రవాదుల్లారా..







## ఉగ్రదాడిని ముక్తకంఠంతో ఖండించిన : ముస్లింలు

## హిందుస్థాన్ జిందాబాద్.. పాకిస్తాన్ ముర్దాబాద్ నాదంతో

## మేకగూడ గ్రామంలో హిందువులు - ముస్లింలు కొవ్వొత్తుల భారీ ర్యాలీ నిర్వహించారు

**నందిగామ, ఏప్రిల్ 25 ( పద్మక్రాంతి ప్రతినిధి):**

నందిగామ మండల పరిధిలోని మేకగూడ గ్రామంలో హిందువులు -ముస్లింలు కలిసి కొవ్వొత్తుల ర్యాలీ భారీ ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మరియు ముస్లిం నాయకులు మాట్లాడుతూ మన దేశంలో చొరబడి దొంగ దెబ్బ తీస్తున్న పాకిస్తాన్ కుక్కల్లారా.. మిమ్మల్ని వదిలి పెట్టేది లేదు. మరోసారి మా దేశంపై కన్నెత్తి చూడాలంటే వణుకు పుట్టాలి. పేరు కులం అడిగి మరీ చంపడానికి నీ అబ్బా జాగీరా..? మనుషులను చంపమని ఖురాన్ లో రాసి ఉందా..? మనుషులను కిరాతకంగా చంపేవాడు ముస్లిమే కాదన్నారు. ఈ సందర్భంగా ముస్లిం నాయకుడు మహమ్మద్ హబీబ్ మాట్లాడుతూ నా భారతదేశ సరిహద్దు నుండి నా దేశంలోకి చొరబడిన మాపై దాడికి పాల్పడిన మా దేశం కోసం బార్డర్ సరిహద్దులు దాటి మీ అంతు చూస్తాం. మా భారతదేశ ప్రజల కోసం మా ప్రాణాలైనా అర్పిస్తామన్నారు. పాకిస్తాన్ కుక్కల్లారా మీకు ఎంత దమ్ముంది మా దేశంపై పాల్పడడానికి మీ అంతు చూసే వరకు నిద్రపోయేది లేదన్నారు. హిందుస్థాన్ జిందాబాద్ పాకిస్తాన్ ముర్దాబాద్ నినాదంతో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. భారతదేశాన్ని ఎవరు తమ నుండి వేరు చేయలేరని ప్రధానమంత్రి మోడీ పాకిస్తాన్ ఉగ్రవాదులపై ఉక్కు పాదం మోపాలంటూ శుక్రవారం నమాజ్ ప్రార్ధనల అనంతరం కదలి వచ్చారు. నరేంద్ర మోడీ తీసుకునే ప్రతి నిర్ణయంతో ముస్లిం ప్రజల భాగస్వామ్యం ఉంటుందని ఎలాంటి సందేహాలు అవసరం లేదని తమ అందరం భారతమాత బిడ్డలం అంటూ స్పష్టం చేశారు. భారతదేశ ఒక సెక్యులర్ దేశమని ఇందులో ఎలాంటి సందేహం ఉండబోదని రాజకీయ నాయకులు పార్టీల స్వార్థం వీడి దేశ భద్రతకు దేశ రక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమయం వస్తే ముందుగా నిలబడేది ముస్లిం పౌరులేనని పాకిస్తాన్ అడ్డగోలు చేష్టాలను చూస్తూ ఊరుకోమని భారతమాత బిడ్డలమే అన్నారు. భారత ప్రధానమంత్రి మోడీ ఎలాంటి నిర్ణయం తీసుకున్న ప్రధానమంత్రి వెంటే వేఌముంటామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ సర్పంచ్ పాండురంగారెడ్డి, మొహమ్మద్ అజీమ్( పటేల్), మొహమ్మద్ జాఫర్, మొహమ్మద్ బురాన్ ( మేఘ), బిజెపి పార్టీ నాయకుడు భాను, మొహమ్మద్ జబ్బర్, మొహమ్మద్ ఖాజా మొయినుద్దీన్, అన్ని పార్టీల నాయకులు, మహిళలు, చిన్నారులు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టం ద్వారా రైతు సమస్యలకు పరిష్కారం.



- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి.
- మాడుగుల, ఆమనగల్ మండలాలలో భూభారతి నూతన
- ఆర్ఓఆర్ చట్టం పై అవగాహన.

**రంగారెడ్డి జిల్లా, ఏప్రిల్ 25, పద్మక్రాంతి ప్రతినిధి:**

భూభారతి చట్టం-2025 ద్వారా రైతు సమస్యల పరిష్కారం లభిస్తుందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లాలోని కల్వకుర్తి నియోజకవర్గంలోని మాడుగుల, ఆమనగల్ మండలాలలో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం-2025 పై మాడుగుల వాసవి ఫంక్షన్ హాల్,హాౕఆమనగల్ లక్ష్మీ గార్డెన్ లో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తో పాల్గొని ఆయన మాట్లాడారు...భూభారతి నూతన చట్టంలో పొందుపరిచిన అంశాలు రైతుల సమస్యల పరిష్కారానికి ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. భూమి అనేది ఒక రైతు జీవితానికి చాలా పెద్ద ఆధారమని, ముఖ్యంగా భూభారతి చట్టంలో అప్పీలు వ్యవస్థ చాలా కీలకమైనదని అన్నారు. రైతుకు అన్యాయం జరిగితే అప్పీల్ చేసుకోవడం ద్వారా న్యాయాన్ని పొందవచ్చని, ఆర్డీఓ, జిల్లా కలెక్టర్, సిసిఎల్ఎ స్థాయిలలో అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. గ్రామాలలో చాలా వరకు భూమి హద్దుల గొడవలు ఉంటాయని, కానీ భూభారతిలో రీ సర్వే, కొనుగోలు, పాలు పంపకాలు, దాన దస్తావేజులు, విరాసత్ పట్టా మార్పిడికి తప్పనిసరిగా కమతం జతపరచడం వల్ల భవిష్యత్తులో భూ గొడవలు ఉండవని తెలిపారు. భూభారతి చట్టంలో బాధితులకు న్యాయ సలహా వ్యవస్థ ఉందని, గతంలో గ్రామాలలో గ్రామ పరిపాలన, విఆర్ఓ/వి.ఆర్.ఏ వ్యవస్థ ఉండేవని, వాటిని తొలగించడం ద్వారా గ్రామాలలో సమస్యలపై సమాచారం లేదని తెలిపారు. ప్రభుత్వం అర్హులైన వారిని గ్రామ పాలన అధికారి, మండల సర్వేయర్లను నియమించడం జరుగుతుందన్నారు. విరాసత్ మార్పిడికి వారసులకు అందరికీ నోటీసులు జారీ చేసే ప్రక్రియ ఈ నూతన చట్టంలో ఉందని, గతంలో ధరణి చట్టంలో ఈ అవకాశం లేదని తెలిపారు. ప్రతి రైతు భూభారతి చట్టంలోని అంశాలను అవగాహన చేసుకోవాలని తెలిపారు. కల్వకుర్తి శాసన మండలి సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ధరణి చట్టంలో భూమి విషయాలలో కుటుంబ సభ్యుల మధ్య గొడవలు జరిగేవని, ఇప్పుడు అలాంటి సమస్య ఉండదని, ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని తెలిపారు. సాదా బైనమాల ప్రకారం కొనుగోలు చేసిన భూములకు పరిష్కారం లభిస్తుందని, పార్ట్-బి లో ఉన్న భూములకు పరిష్కారం లభించి వారికి పాస్ పుస్తకాలు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. భూభారతిలో రైతు తన సమస్యలను పరిష్కరించేందుకు ఎన్నో అవకాశాలు ప్రవేశ పెట్టడం జరిగిందని, చట్టంలోని అంశాలు, హక్కులపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. మాడుగులలోని వాసవి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను 34 మంది లబ్ధిదారులకు కలెక్టర్, ఎమ్మెల్యే చేత అందజేశారు. స్థానికంగా లంబాడీలకు ట్రైబల్ వెల్ఫేర్ అధికారి ఆధీనంలో 54 బోరు మోటర్లను ప్రభుత్వం నుంచి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కలెక్టర్ చేత లబ్ధిదారులకు నూతన బోరు మోటర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, తహసిల్దార్, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.




# పాకిస్తాన్ కు తగిన బుద్ధి చెప్పాల్సిందే..







- "పహల్గాం"ఉగ్రదాడి ఖండించిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్
- ఉప్పల్ డిపో వద్ద ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కొవ్వొత్తుల ర్యాలీ
- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి
- - ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ అధ్యక్షుడు,డాక్టర్ కె అశోక్ కుమార్

**మేడిపల్లి,పద్మక్రాంతి:**

జమ్మూ కాశ్మీర్ లోని "పహల్గం"లో హిందువుల పైన జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ అధ్యక్షుడు డాక్టర్ కె అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అమరులకు నివాళులర్పించి ఉప్పల్ డిపో నుండి డెకథ్లాన్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కే అశోక్ కుమార్ మాట్లాడుతూ అభం శుభం తెలియని ప్రజలు మరణించడం దురదృష్టకరమని, ముఖ్యంగా హిందువులపై దాడి చేయడం అమానుషమని,భారత ప్రభుత్వం తక్షణమే దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించి పాకిస్తాన్ కు తగిన బుద్ధి చెప్పాలని డాక్టర్ కే అశోక్ కుమార్ భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సెక్రెటరీ డాక్టర్ బి శ్రీనివాస్,ట్రెజరర్ డాక్టర్ సౌజన్య రెడ్డి,అసోసియేషన్ సభ్యులు ఆసుపత్రుల డాక్టర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు నీట మునిగి వ్యక్తి మృతి...



**పాపన్నపేట. ఏప్రిల్. 25 (పద్మక్రాంతి)**

ప్రమాదవశాత్తు నీట మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఏడుపాయల ఆలయ సమీపంలో చెక్ డాం వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు...నాగర్ కర్నూలు జిల్లా కొత్తపల్లి మండలం మరికల్ గ్రామానికి చెందిన దేవరపాగ వీరస్వామి (40) గత కొన్ని సంవత్సరాలుగా రామచంద్రపురం మండలంలో ఉంటూ పెయింటర్ గా పనిచేస్తున్నాడు. శుక్రవారం ఓ విందు నిమిత్తం కుటుంబంతో కలిసి ఏడుపాయలకు వచ్చారు. స్నానం చేసేందుకు ఆలయ సమీపంలో ఉన్న చెక్ డాం వద్దకు వెళ్లి స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు నీట మునిగి పోయాడు. అక్కడే ఉన్న కుటుంబీకులు గమనించి కాపాడే యత్నం చేశారు.పోలీసులకు సమాచారం అందించగా వారి ఘటన స్థలానికి చేరుకొని గజ ఈతగాలతో నీటిలో గాలించగ మృతదేహం లభ్యం అయింది మృతదేహాన్ని పంచనామ నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించి భార్య మల్లీశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## పహాల్గం" ఉగ్రదాడి తీవ్ర విచారకరం.

- జిల్లా టీఎన్జీవోఎస్ అద్యక్షుడు కే. తిరుపతయ్య.

**పద్మక్రాంతి, ఏప్రిల్ 25, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :**



జమ్ముూకాశ్మీర్ లోని పహాల్గంలో జరిగిన ఉగ్రదాడిని టిఎన్జీవో జిల్లా అద్యక్షుడు కే.తిరుపతయ్య తీవ్రంగా ఖండించారు. దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విదేశీయులు, పర్యాటకులు మరణించడం దురదృష్టకరమని, భారత ప్రభుత్వం తక్షణమే దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపీడీవో కృష్ణయ్య.



**పద్మక్రాంతి, ఏప్రిల్ 25, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్:**

ఉర్కొండ మండలంలోని శుక్రవారం మాదారం, గుడిగానిపల్లి గ్రామాలను ఎంపీడీవో కృష్ణయ్య సందర్శించారు. వేసవిలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టుట కోసం మిషన్ భగీరథ ఏ.ఈ. రోహిత్, . ఆర్. డబ్ల్యూ.ఎస్. ఏ.ఈ నాగమణి, ఎంపీఓ లక్ష్మణ్ లు కలిసి సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, మిషన్ భగీరథ (ఇంట్రా ) లైన్ మెన్ లకు తెలిపారు. త్రాగునీటి సమస్య తలెత్తినట్లయితే గ్రామంలోని గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా నీటి సరఫరా చేయాలన్నారు. త్రాగునీటి పైప్ లైన్ రిపేర్లు వస్తే వెంటనే మారమ్మత్తు చేయించి, రాబోయే రెండు నెలలు ఇబ్బందులు రాకుండా చూడాలని కోరారు. నీటి వృధాను అరికట్టుటకు అన్ని కాలనీలకు సమానంగా నీటిని సరఫరా చేయాలన్నారు. రెండు గ్రామాల్లోని నర్సరీలను సందర్శించారు.

## "హిందువులపై" ఉగ్రదాడి బాధాకరం

- మద్ది యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ
- పాకిస్తాన్ కు తగిన బుద్ధి చెప్పాల్సిందే..
- హిందువులు ఏకం కావలసిన సమయం వచ్చింది
- మద్ది యుగేందర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్







**మేడిపల్లి,పద్మక్రాంతి:**

జమ్మూ కాశ్మీర్ లోని "పహాల్గం"లో జరిగిన ఉగ్రదాడిన తీవ్రంగా ఖండిస్తూ మరణించిన వారికి నివాళులర్పిస్తూ పీర్జాదిగూడ 11వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో బుద్ధ నగర్ 40 ఫీట్ రోడ్లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు,పలువురు కాంగ్రెస్ నేతలు నేతలు పాల్గొని మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించారు.ఈ సందర్భంగా మద్ది యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రముకలు అమాయక ప్రజల పైన ముఖ్యంగా హిందువుల పైన దాడి చేయడం పిరికిపంద చర్య అని,నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత ప్రభుత్వం తప్పకుండా త్వరలోనే ప్రతీకారం తీర్చుకుంటుందని,పాకిస్తాన్ కు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.భారత్లోని హిందువులంతా ఏకం కావలసిన సమయం వచ్చిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,డివిజన్ నాయకులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

### తొలి తరం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు

# జోగు నరసింహ ఇకలేడు

**నరసింహ మృతికి నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ నేతలు**

పద్మక్రాంతి, ఏప్రిల్ 25 (రాజేంద్రనగర్ ప్రతినిధి):



జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ సర్కిల్ గగన్ పహాడ్ గ్రామానికి చెందిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిలో సుదీర్ఘకాలంగా ఎస్సీ వర్గీకరణకై పోరాడిన తొలితరం నాయకుల్లో ఒకరైన జోగు నరసింహ ఇక లేరు. ఆయన గత నాలుగేళ్లుగా అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు తుది శ్వాస విడిచారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణమాదిగ నాయకత్వం ఏ పిలుపు ఇచ్చిన వెంటనే అమలు చేస్తూ ముందు వరుసలో ఉండి ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు క్యాసారం శంకర్ రావు మాదిగ పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ మృతి చెందిన జోగు నరసింహ మరణం ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి, ప్రజాసంఘాలకు, ఈ సమాజానికి తీరని లోటు అన్నారు. జోగు నరసింహ మరణ వార్త తెలిసిన వెంటనే మృతుని నివాసానికి ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు వనం.నరసింహ మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు క్యాసారం. శంకర్ రావు మాదిగ, నాయకులు పోతురాజు యాదయ్య మాదిగ, గుంటి సురేష్ వ ా ద ి గ , ్ా ్ా గారి.రామచందర్ మాదిగ,



గడ్డం. సమెల్ మాదిగలు చేరుకొని భౌతిక కాయానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. రేపు మధ్యాహ్నం 12:00 గం:లకు అంతిమ యాత్ర కుటుంబ సభ్యులు తెలిపారు.



# పాకిస్తాన్ లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థలకు తగిన బుద్ధి చెప్పాలి

**- రామకృష్ణాపూర్ ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ కమిటీ ఈద్గా కమిటీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్**

రామకృష్ణాపూర్ ఏప్రిల్ 25 (పద్మక్రాంతి):

కాశ్మీర్ లో జరిగిన పహల్గం ఘటనను నిరసిస్తూ రామకృష్ణాపూర్ ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ కమిటీ ఈద్గా కమిటీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని అన్ని మసీదుల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రార్థనలు చేసి వారికి సంతాపంగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.అనంతరం అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ కాశ్మీర్ లోని పహల్గాం వద్ద టూరిస్టులపై దాడి చేసి 27 మందిని లష్కరే తోయిబా ఉగ్రవాదులు చేసిన ఘటన యావత్ భారతదేశాన్ని కలిచివేసిందని అన్నారు. కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ సభ్యులు అక్బర్ అలీ, మేరాజ్ మస్జిద్ సదర్ యాకూబ్ అలీ, బిలాల్ మస్జిద్ సదర్ ఆరిఫ్, డాక్టర్ సలీం, ఖాజా షరీఫ్, ఇస్మాయిల్, ఆజాం, ఖాన్, సమ్రాన్, కలీం, అంకుశ్, రియాజ్, షఫీ, ఖాదర్, హాఫీజుద్దీన్, మేరాజ్ అన్ని మసీదుల ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదం నశించాలి

## మొగలిగిద్దలో కోవత్తుల ర్యాలీ




షాద్ నగర్, ఏప్రిల్ 25 ( పద్మక్రాంతి ప్రతినిధి):

ఫరూక్ నగర్ మండలం మొగలిగిద్ద గ్రామంలో పహిల్గాం ఘటనను పురస్కరించుకొని శుక్రవారం రాత్రి గ్రామస్తులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదులకు, పాకిస్తాన్ దేశానికి వ్యతిరేకంగా గ్రామంలో పెద్ద ఎత్తున వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఉగ్రవాదాన్ని అణగదొక్కాలని ఉగ్రవాదులకు మద్దతు ఇస్తున్న పాకిస్తాన్ తదితర దేశాలపై యుద్ధం ప్రకటించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. భారతదేశానికి ప్రజలు ఈ సమయంలో పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. గ్రామంలో పలు వీధుల గుండా కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ ఘటనలో మృతి చెందిన ప్రజల ఆత్మ శాంతించేందుకు మౌనం పాటించారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

పద్మక్రాంతి, ఏప్రిల్ 25 (రాజేంద్రనగర్ ప్రతినిధి):

టీజీఎస్పీడీసీఎల్ నార్సింగి సెక్షన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఈనెల 26వ తేదీన శనివారం కొత్త సర్వీసులు రిలీజింగ్ చేయడం, మెయింటెనెన్స్ పనుల కారణంగా ఈ క్రింది ఫీడర్ల విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ నార్సింగి సెక్షన్ ఆపరేషన్ ఏఈ వి. మణికంఠ ఒక ప్రకటనలో తెలిపారు.నార్సింగి సబ్ స్టేషన్ 1 పరిధిలోని 11 కెవి శ్రీనగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 9 గంటల నుంచి 9:30 గంటల వరకు గండిపేట్ శ్రీనగర్ గ్రే హెూమ్స్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నారు. మార్కెట్ యార్డ్ సబ్ స్టేషన్ పరిధిలోని 11 కెవి సాయిబాబా టెంపుల్ విద్యుత్ ఫీడర్ పరిధిలోని గిరి గిరి గడ్డ, నార్సింగి గ్రామం, ముప్పా విల్లాస్, ముప్పా అలేఖ్య ప్రాంతాల్లో సాయంత్రం 04:30 నుండి 05:00, వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నారు. అదేవిధంగా 11 కె.వి బాలాజీ నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలోని మంచిరేవుల, మంతి విల్లాస్, గ్రీన్ ల్యాండ్స్, జైహింద్ కాలనీలో సాయంత్రం 04:30 గంటల నుండి 05:00 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయ నున్నట్లు అధికారులు తెలిపారు.అదేవిధంగా కోకాపేట్ సబ్ స్టేషన్ పరిధిలోని 11 కెవి బాబు ఖాన్ ఫీడర్ 250 స్క్వేర్ యాడ్ గోల్డెన్ మెయిల్ బాబు కాన్ విల్లాస్ గ్రాండ్ ఇన్ఫ్రాటెక్ విలాస్ దంతు స్వీట్ హౌస్ ప్రాంతాల్లో ఉదయం 9:30 గంటల నుంచి 10:00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. కనుక విద్యుత్ వినియోగదారులు ఇందుకు సహకరించాలని విద్యుత్ శాఖ ఆపరేషన్ ఏఈ వి.మణికంఠ కోరారు.

# బిఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి.





**- మాజీమంత్రి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మారెడ్డి.**

పద్మక్రాంతి, ఏప్రిల్ 25, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్:

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం న్యూ టౌన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో చలో వరంగల్ సభ సందర్భంగా మహబూబ్ నగర్ నియోజకవర్గ సన్నాహక సమావేశం జరిగింది.. ఈ సమావేశానికి మాజీమంత్రి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మారెడ్డి , మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ,ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ శ్రేణులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ..

25వ వసంతంలోకి బిఆర్ఎస్ పార్టీ అడుగుపెడుతున్న సందర్భంగా 27న వరంగల్లో రజతోత్సవ సభ ఏర్పాటు చేసామన్నారు. బిఆర్ఎస్ సభతో పదిహేను రోజులుగా రాష్ట్రంలో పండగ వాతావరణం నెలకొందన్నారు. ప్రతి ఒక్కరూ బిఆర్ఎస్ వైపు చూస్తున్నారని,కెసిఆర్ నాయకత్వం కోరుకుంటున్నారన్నారు. ఎన్నికలు వస్తే కాంగ్రెస్ ను ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించాలన్నారు.

**టెర్రరిస్ట్ ల దాడి అతి కిరాతకం: లక్ష్మా రెడ్డి.**

కాశ్మీర్ పహల్గాంలో టెర్రరిస్ట్ ల దాడి అతి కిరాతకమని మాజీ మంత్రి లక్ష్మా రెడ్డి అవేదన వ్యక్తం చేశారు. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పార్టీలకు, మతాలకు అతీతంగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఐక్యంగా నిలుద్దామని పిలుపునిచ్చారు.

# చేగురు గ్రామంలో సాయిబాబా గుడి ముందు చలివేంద్రాన్ని ప్రారంభించిన మంకాల శ్రీశైలం



నందిగామ, ఏప్రిల్ 25( పద్మక్రాంతి ప్రతినిధి):

:మండుతున్న ఎండల్లో ప్రజలు.చుట్టూ ముట్టూ రాకపోకలు సాగించే ప్రయాణికులు వాహనా చోదకుల దాహార్తి తీర్చేందుకు చేగూర్ గ్రామంలో సాయిబాబా గుడి ముందు నూతన చలివేంద్రాన్ని చేగూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువ న్యాయవాది మంకల శ్రీశైలం ప్రారంభించడం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడుతూ.... వేసవికాలం ముగిసే వరకు ఈ చలివేంద్రాన్ని కొనసాగిస్తామని తెలిపారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎలికట్టే కృష్ణయ్య, మంచనపల్లి రాజు, పబ్బె రవి, మంచనపల్లి అంజం, మంచనపల్లి భాస్కర్, పెబ్బె నరేందర్, గుండాల సాములయ్య, ఎలికట్టే రాజు, అన్నారం నర్సిమ, మల్లాపురం యాదయ్య, పబ్బె మల్లయ్య, మీసాల శ్రీను, కొంగరి నర్సింహ్మా ,పబ్బె సుధాకర్, కావాలి భీమయ్య, బుగ్గ శ్రవణ్, గునుగుర్తి రాజశేఖర్, వడ్డే శ్రీను, నర్సిమ, ప్రవీణ్, నరేష్, శంకర్, రవి, రవితేజ మరియు ఉమ్మడి గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.ప్రజలందరూ ఈ చలివేంద్రాన్ని ఉపయోగించుకోవాలి అని గ్రామ పెద్దలు తెలిపారు.

# కాశ్మీర్ లోని పహల్గాం ముష్కరుల దాడికి నిరసనగా కొవ్వొత్తుల శాంతి ర్యాలీ...





పద్మక్రాంతి, ఏప్రిల్ 25, కూకట్ పల్లి, ప్రతినిధి.

కాశ్మీర్ లోని పహల్గాం ముష్కరుల దాడికి నిరసనగా సగర యువజన సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల శాంతి ర్యాలీ...

కాశ్మీర్లోని పహెల్గాం లో పాకిస్తాన్ ముష్కరుల దాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని తీవ్రవాదులను తరిమికొట్టేందుకు దేశ ప్రజలంతా ఐక్యం కావాలని సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్ పేర్కొన్నారు. ముస్కరుల దాడికి నిరసనగా జగద్గిరిగుట్ట సగర యువజన సంఘం ఆధ్వర్యంలో వెంకటేశ్వర నగర్ లో గల సగర సంఘం కార్యాలయం నుండి శాంతి ర్యాలీ కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు.

పర్యాటకులపై ముష్కరులు విచక్షణారహితంగా దాడి చేసి ఎంతోమంది అమాయకుల ప్రాణాలను బలిగొనడం హేయమైన చర్యగా అభివర్ణించారు. పాకిస్తాన్ ముష్కరులు భారతీయులను రెచ్చగొట్టే విధంగా గతంలో కూడా ఎన్నో సంఘటనలు చేపట్టడం జరిగిందని దేశ ప్రజలంతా ఇలాంటి సంఘటనలను తిప్పి కొట్టేందుకు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. తీవ్రవాద దేశమైన పాకిస్థాన్ ను ఉగ్రవాదులను తరిమికొట్టేందుకు కేంద్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవడం హర్షించదగ్గ పరిణామం అన్నారు.

జగద్గిరిగుట్ట సగర యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనియమన్నారు ఈ కార్యక్రమంలో సగర సంఘం సగర మహిళా సంఘం తోపాటు రాష్ట్ర నాయకులు రాష్ట్ర యువజన సంఘం నాయకులు ప్రాంతీయ సంఘాల నాయకులు గ్రేటర్ సంఘాల నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

**- రామడుగు లక్ష్మణ్, సిపిఐ జిల్లా కార్యదర్శి**



రామకృష్ణాపూర్ ఏప్రిల్ 25 (పద్మక్రాంతి):



జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ సీపీఐ క్యాతనపల్లి మున్సిపాలిటీ పట్టణ సమితి ఆధ్వర్యంలో రాజీవ్ చౌక్ వద్ద కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారికి నివాళులు అర్పించారు.

ఉగ్రవాదుల దుర్మార్గపు చర్యల వల్ల అమాయక ప్రజలు,పర్యాటకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని,ఉగ్రవాదులను కట్టడి చేయడంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందినదని సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ఆరోపించారు.

కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు వనం సత్యనారాయణ, నక్క వెంకటస్వామి, కాదండీ సాంబయ్య, పార్టీ ప్రజా సంఘాల నాయకులు, మామిడి గోపి, ఎగుడ మొండి,సిర్ల ముకుందరేడ్డి, కస్తూరి మల్లారెడ్డి,గంగాదరి మల్లయ్య,బోయపోతుల కొమురయ్య,మోతుకుల రాజు, అన్నం శ్రీనివాస్, మా దాస్ శంకర్,గొడిసెల గురువయ్య, శ్రీకాంత్, చిరంజీవి,తదితరులు పాల్గొన్నారు.

# బాధితుడికి ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ 10వేల రూపాయలు ఆర్థిక చేయూత



రామకృష్ణాపూర్ ఏప్రిల్ 25 (పద్మక్రాంతి):

మంచిర్యాల పట్టణంలోని బైపాస్ రోడ్ లో బైక్ మెకానిక్ గ్యారేజ్ లో హెల్పర్ గా పనిచేస్తున్న సాగర్ అనే వ్యక్తి ప్రమాదవశాత్తు బైక్ యాక్సిడెంట్ కి గురై కరీంనగర్లోని ఓ ప్రైవేటు హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు.వారిది నిరుపేద కుటుంబం కావడంతో అతనికి వైద్య ఖర్చులు నిమిత్తం పదివేల రూపాయలను ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక చేయూతనిచ్చారు. కార్యక్రమంలో ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు సట్ల మహేందర్, అధ్యక్షులు తిరుపతి, సభ్యులు పాల్గొన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# వ్యవసాయంలో కృత్రిమ మేధ వినియోగంపై బిట్స్ పిలానీ

## - పిజేటిఏయు మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం



పద్మక్రాంతి, ఏప్రిల్ 25 (రాజేంద్రనగర్ ప్రతినిధి):

వ్యవసాయంలో కృత్రిమ మేధ వినియోగంపై ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం(పిజేటిఏయు), బిట్స్ పిలానీల మధ్య శుక్రవారం ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం క్యాంపస్ లోని అగ్రి హబ్ లో జరిగిన కార్యక్రమంలో పిజేటిఏయు ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య, బిట్స్ పిలాని ఉపకులపతి ప్రొఫెసర్ వి. రాంగోపాల్ రావు సమక్షంలో అవగాహన ఒప్పందం పత్రాలపై ఇరుసంస్థల అధికారులు సంతకాలు చేశారు. పరస్పరం ఒప్పంద పత్రాల్ని మార్చుకున్నారు. ఈ రెండు ప్రతిష్టాత్మకమైన సంస్థల మధ్య జరిగిన ఈ అవగాహన ఒప్పందం సంయుక్తంగా పరిశోధన ప్రాజెక్టుల రూపకల్పనకు, పీహెచ్ డి విద్యార్థులకు పరిశోధన సలహాలు ఇవ్వడానికి దోహదం చేస్తుందని బిట్స్ పిలాని ఉపకులపతి ప్రొఫెసర్ వి. రాంగోపాల్ రావు అన్నారు. ఇరు సంస్థల శాస్త్రవేత్తలు కలిసి నాణ్యమైన పరిశోధనా పత్రాలు ప్రచురించడానికి కూడా ఉపయోగపడుతుందన్నారు. దుబాయ్ తోపాటు దేశంలోని 4 చోట్ల బిట్స్ క్యాంపస్ లు ఉన్నాయని, అందులో ప్రతి ఏటా సుమారు 600 మంది పీహెచ్ డీలో ప్రవేశాలు పొందుతున్నారని తెలిపారు. దేశంలోనే మూడవ అత్యంత ప్రతిష్టాత్మకమైన స్టార్టప్ నెట్వర్క్ బిట్స్ పిలానీ సంస్థకు ఉందని తెలిపారు. ఆధునిక టెక్నాలజీని వినియోగించి రైతులకు మెరుగైన సేవలు అందించడానికి ఈ ఒప్పందం దోహదం చేస్తుందని వివరించారు. పిజేటిఏయు ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య మాట్లాడుతూ..... దేశంలోనే అత్యంత ప్రాచీన వ్యవసాయ విశ్వవిద్యాలయాలలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రెండోదని, ఇది అమెరికా ల్యాండ్ గ్రాంట్ మోడల్ లో ఏర్పాటయిందని అని తెలిపారు. గ్రామీణ స్థాయి వరకు అత్యంత పటిష్టమైన పరిశోధన నెట్ వర్క్ కలిగి ఉండడంతోపాటు అనేక వ్యవసాయ విద్య, విస్తరణ సంస్థలు రాష్ట్ర వ్యాప్తంగా కలిగి ఉండి రైతులకు మెరుగైన సేవలు అందించడంలో నిమగ్నమైందని అన్నారు. 2047 నాటికి మానవ రహిత వ్యవసాయం తీసుకురావాలనే లక్ష్యంతో తాము ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నట్లు వివరించారు. ఇందుకోసం డిజిటల్ అగ్రికల్చర్ కు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని తెలిపారు. బిట్స్ ఫిలానితో జరిగిన ఈ అవగాహన ఒప్పందం వల్ల తాము అనుకున్న మానవ రహిత వ్యవసాయ లక్ష్యాలను సాధించడానికి అవకాశం కలుగుతుందని అన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని వ్యవసాయ పరిజ్ఞానం (హార్డ్ వేర్), బిట్స్ పిలానిలోని సాఫ్ట్ వేర్ కలిస్తే మెరుగైన ఫలితాలు వస్తాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ముందుగా పత్తి, వరి, మొక్కజొన్న, వేరుశనగ పంటల సాగుకి ఉపయోగపడే అగ్రి రోబోల రూపకల్పన జరగాలని జానయ్య ఆకాంక్షించారు.పరిశోధనా సంచాలకులు డాక్టర్ బలరాం అవగాహన ఒప్పందం ముఖ్య లక్ష్యాల గురించి సమావేశంలో వివరించారు. రిజిస్ట్రార్ డాక్టర్ జిఈసిహెచ్ విద్యాసాగర్, బిట్స్ ఫిలాని డీన్ ఆఫ్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ డాక్టర్ సంకేత్ గోయల్, పిజేటిఏయు అంతర్జాతీయ కార్యక్రమాల సంచాలకులు డాక్టర్ రాములు, డిజిటల్ అగ్రికల్చర్ సంచాలకులు డాక్టర్ బాలాజీ నాయక్, విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు, బిట్స్ పిలానీ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఖబర్దార్ పాకిస్తాన్ కుక్కల్లారా..

- నా దేశ బలగంపై కన్నెత్తి చూసిన -
- భారతదేశ ముస్లింలు ఎంతటి యుద్ధానికైనా సిద్ధం..
- ఈ దేశ సమగ్రతకు, రక్షణకు ఎటువంటి త్యాగానికైనా ముస్లింలు సిద్ధం
- ఉగ్రవాదాన్ని ముస్లింలు సమర్థించరు
- షాద్ నగర్ లో ఉగ్రవాదంపై కదం తొక్కిన ముస్లింలు
- పటేల్ రోడ్ జామియా మస్జీద్ నుండి ఎమ్మార్వో కార్యాలయానికి భారీ ర్యాలీ
- భారత్ వెంటనే ముస్లింలు అంటూ సందేశం
- పహిల్గాం ఉగ్రదాడిపై కన్నెర్రు మృతుల కుటుంబాలకు సానుభూతి
- ఇక్కడే పుట్టాం ఇక్కడే చస్తాం.. భారత్ మా తల్లి




షాద్ నగర్, ఏప్రిల్ 25 ( పద్మక్రాంతి ప్రతినిధి ):

ఉగ్రవాదాన్ని ఇస్లాం ఎంత మాత్రం సమర్థించదని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ముస్లిం మైనార్టీ సోదరులు స్పష్టం చేశారు. పహిల్గాం ఉగ్రవాద దుశ్చర్యపై కదం తొక్కుతూ భారత ప్రభుత్వానికి సంఘీభావం తెలియజేశారు. ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో పెగిలించాలని దేశానికి ప్రతి ముస్లిం పౌరుడు అండగా నిలుస్తాడని సంఘీభావం తెలియజేస్తూ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని పటేల్ రోడ్డులో గల జామియా మస్జిద్ నుండి పట్టణానికి చెందిన వేలాదిమంది ముస్లిం మైనార్టీలు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఒక మనిషిని హత్య చేస్తే సర్వ మానవాళిని హత్య చేసినట్లేనని ఖురాన్ చెబుతుందని, నిజమైన ముస్లిం ఎప్పుడూ పహల్గావ్ వంటి ఘాతుకానికి పాల్పడరని ఆయన అన్నారు. ఉగ్రవాదం అనేది డబ్బు కోసమో, పరపతి కోసమో సాగించే రాక్షస క్రీడగా పేర్కొన్నారు. జరిగిన ఘటనను ఇస్లాం ముక్త కంఠంతో ఖండిస్తుందన్నారు. ఈ ఘాతుకానికి పాల్పడిన వారికి దేశ రక్షణ వ్యవస్థ తగిన బుద్ధి చెబుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. భారతదేశంలో ముస్లింలు అంతా హిందూ ముస్లిం భాయ్ భాయ్ నినాదంతో ఉన్నారన్నారు. ఉగ్రవాదులను ఈ దేశ ముస్లింలకు ముడి పెట్టి చూడవద్దన్నారు. ఈ దేశ సమగ్రతకు, రక్షణకు ఎటువంటి త్యాగానికైనా ముస్లింలు సిద్ధంగా ఉంటారన్నారు. పహల్గావ్ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మరోసారి గుర్తు చేశారు.

### మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి - మహమ్మద్ అలీ ఖాన్ బాబర్

పహిల్గాం ఘటనలో అమాయకులైన పర్యాటకులను అత్యంత కిరాతకంగా కాల్చి చంపిన సంఘటన అత్యంత దారుణమని పట్టణ మైనార్టీ నేత మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మహమ్మద్ ఇబ్రహీం, అసలు ముక్తార్ అలీ, అబ్దుల్ జామీ తదితరులు పేర్కొన్నారు. ఈ సంఘటనను ముస్లిం సమాజం తీవ్రంగా ఖండిస్తుందని మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని వారు పేర్కొన్నారు. అదేవిధంగా ఈరోజు సాయంత్రం 7:30 గంటల సమయంలో పట్టణంలో క్యాండిల్ ర్యాలీ ముస్లిం సమాజం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంఘటనను ఖండిస్తూ కేంద్ర ప్రభుత్వానికి తమ మద్దతు తెలియజేస్తున్నామని ఉగ్రవాదాన్ని నిర్మూలించాలని వారు డిమాండ్ చేశారు.

### మా మనోభావాలను కించపరచవద్దు

పహిల్గాం ఘటనను అడ్డంగా పెట్టుకుని రాజకీయంగా ముస్లింలను టార్గెట్ చేయొద్దని షాద్ నగర్ పట్టణ మైనార్టీ నేత జమ్రుద్ ఖాన్ పేర్కొన్నారు. టెర్రరిస్టులు ఎంతోమంది ఎన్నో వర్గాల వారు ఉండవచ్చని, నక్సలైట్లు ఇంకా ఇతర వర్గాల వారు ఎందరో అసాంఘిక శక్తులు ఉన్నారని కాకపోతే ముస్లిం మతస్తులనే టార్గెట్ చేసి దేశం నుండి వారిని వేరుగా చేసే ప్రయత్నం చేయవద్దని అప్పీల్ చేశారు. ముస్లింలు ఎలాంటి త్యాగానికైనా సిద్ధంగా ఉన్నారని దేశం కోసం తాము ముందు వరసలో ఉంటామని పేర్కొన్నారు. దేశ ద్రోహులు అన్నీ మతాల్లో ఉన్నారని కేవలం ముస్లిం సమాజాన్ని లక్ష్యంగా చేసుకొని కొందరు మాట్లాడడం సబబు కాదని పేర్కొన్నారు. ఈ దేశం కోసం ఏ త్యాగానికైనా తమ సిద్ధంగా ఉన్నామని అనవసరంగా హిందూ ముస్లింల సఖ్యతను దెబ్బతీయకూడదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో కార్యాలయంలో ప్రభుత్వానికి ఉగ్రవాదుల చర్యను ఖండిస్తూ కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించారు.. స్థానిక తహసీల్దార్ పార్థసారధి కి మెమోరాండం అందజేశారు. ఈ ర్యాలీ హాఫీజ్ సయ్యద్ మునవ్వర్ అలీ, హాఫీజ్ సయ్యద్ అజార్, సయ్యద్ ఇబ్రహీం, బాబర్ అలీ ఖాన్,సర్వర్ పాషా,షాద్ నగర్ క్రిస్టియన్ అసోసియేషన్ అధ్యక్షులు స్వామి దాస్,జమ్మద్ ఖాన్,రబ్ జామి, జాకిర్ హుస్సేన్,అసద్, గౌస్ జానీ,మహబూబ్, ముబీన్ ఖాన్, ముబారక్ అలీ ఖాన్, కబీర్ అహ్మద్, అలీం సకిబ్,ముస్తాక్ హుస్సేన్,పాషా, తాహేర్, ఖదీర్, సలీం, యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# "పహల్గాం" ఉగ్రదాడి హేయమైన చర్య





మేడిపల్లి,పద్మక్రాంతి:

- పీర్జాదిగూడలో బిఆర్ఎస్ క్యాండిల్ ర్యాలీ
- మృతులకు నివాళులర్పించిన బిఆర్ఎస్ నేతలు
- పాకిస్తాన్ కు తగిన బుద్ధి చెప్పాలి
- - పీర్జాదిగూడ మాజీ మేయర్,జక్క వెంకట్ రెడ్డి

పహల్గాం టూరిస్టులపై ఉగ్రదాడిని ఖండిస్తూ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ కార్యాలయం నుండి అమరవీరుల స్తూపం వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించి ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ,మృతులకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పహల్గం ఉగ్రదాడి అత్యంత విచారకరమని,ప్రత్యేకంగా హిందువులపై దాడి పాక్ దుర్బుద్ధికి నిదర్శనమని,భవిష్యత్తులో పాకిస్తాన్ ఇలాంటి దుశ్చర్యలు చేయకుండా తగిన బుద్ధి చెప్పాలని,మృతుల కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి,సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, జావీద్ ఖాన్, మహిళా అధ్యక్షురాలు నిర్మల, బాలరాజు,పింగళి జోగిరెడ్డి, శ్రీరాములు,చిర్ర సంతోష్, కిరణ్ నాయక్, రమేష్,కళ్యాణి, చందన తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్లో కాంగ్రెస్ కాగడాల ప్రదర్శన

- "పహల్గాం" దాడి మృతులకు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు
- పాకిస్తాన్ కు తగిన బుద్ధి చెప్పాలి




మేడిపల్లి,పద్మక్రాంతి:

పహల్గాం టూరిస్టులపై ఉగ్రదాడిని ఖండిస్తూ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ఆధ్వర్యంలో బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు కాగడాల ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా ఉగ్రముఖల దాడిలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ,మృతులకు నివాళు లర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ భవిష్యత్తులో పాకిస్తాన్ ఇలాంటి దుశ్చర్యలు చేయకుండా తగిన బుద్ధి చెప్పాలని,మృతుల కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నరసింహ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ రాపోలు రాములు, మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మా రెడ్డి తదితరులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు,మహిళా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన డిఆర్డిఓ పిడి వి అప్పారావు



నాగారం, తుంగతుర్తి ఏప్రిల్ 25( పద్మ క్రాంతి ప్రతినిధి):

నాగారం మండలం పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో ఐకేపీ వడ్ల కేంద్రాన్ని డిఆర్డిఓ పిడి వి.అప్పారావు పరిశీలించారు. ట్యాబ్ ఎంట్రీ , పుస్తక నిర్వహణ ఏ విధంగా చేస్తున్నారని ఐకేపీ సెంటర్ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు లారీల కొరత ఉందని డీఆర్డీఓ పిడి కి తెలుపగా, పీడీ వెంటనే అదనపు కలెక్టర్ కు ఫోన్ చేసి లారీల కొరత రాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శోభారాణి, పంచాయతీ కార్యదర్శి జలగం అంబేద్కర్, ఐకేపీ సెంటర్ ఇంచార్జ్ వడ్డే రేణుక , రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ.



పద్మక్రాంతి, ఏప్రిల్ 25, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్:

మిడ్జిల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ అనంతరం మృతులకు ఆత్మ శాంతి కోసం నివాళులర్పించారు.

కాశ్మీర్లో ఈ నెల 22 న జరిగిన అమాయకులైన భారతీయుల యాత్రికులపై జరిగిన కాల్పులు ముమ్మాటికి అమానుషమన్నారు. ఇలాంటి దాడులకు పాల్పడినటువంటి పాకిస్తాన్ ఉగ్రవాద సంస్థకు భవిష్యత్తులో చాలా సమస్యలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. ఈ ఘటన వెనుక పాకిస్తాన్ కుట్ర ఉందని రాబోయే రోజులలో పాకిస్తానికి గట్టి దెబ్బ తగులుతుందన్నారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# బస్సు సౌకర్యం కల్పించాలి



రామకృష్ణాపూర్,ఏప్రిల్ 25 (పద్మకాంతి):

రామకృష్ణపూర్ పట్టణంలో నూతనంగా ప్రారంభమైన రైల్వే ఓవర్ బ్రిడ్జి వల్ల మంచిర్యాల,రామకృష్ణాపూర్ మధ్య రవాణా మార్గం సులువు కావడంతో పట్టణ ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించాలని పట్టణ కాంగ్రెస్ నాయకులు మంచిర్యాల ఆర్టిసి డిపో అధికారులకు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రఘునాథ రెడ్డి,గోపు రాజం, కనకరాజు,భాస్కర్,రాంసాయి తదితరులు పాల్గొన్నారు.

RNI No : TELTEL/2022/85167

పద్మక్రాంతి

(వాస్తవాల వెలుగులోకి) తెలుగు దినపత్రిక

## నేడు తుక్కుగూడ సబ్ స్టేషన్ లో విద్యుత్ కు అంతరాయం.




మహేశ్వరం, పద్మక్రాంతి:

నేడు తుక్కుగూడ సబ్ స్టేషన్ లో విద్యుత్ మరమ్మత్తుల కారణంగా ఉదయం గం. 9 నుంచి మధ్యాహ్నం గం.12 వరకు తుక్కుగూడ, సర్దార్ నగర్, తుక్కుగూడ విల్లాస్, తుక్కుగూడ వెంచర్లలో విద్యుత్ అంతరాయం ఉంటుంది, కావున వినియోగ దారులు సహకరించాలని మహేశ్వరం మండల విద్యుత్ ఏఈ చక్రపాణి ఒక ప్రకటనలో తెలిపారు.

## 27న ఉరిమే ఉత్సవంతో చలో వరంగల్ తరలి వెళ్దాం

- బిఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేద్దాం
- చేవెళ్ల బిఆర్ఎస్ యువ నాయకుడు బ్యాగరి సుదర్శన్

పద్మక్రాంతి, ఏఫ్రిల్ 25 (చేవెళ్ల- ప్రతినిధి):



ఈనెల 27వ తేదిన వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరగబోయే బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ ఉత్సవాల వేడుకలకు ఉరిమే ఉత్సవంతో బిఆర్ఎస్ శ్రేణులంతా చలో వరంగల్ కు తరలి వెళ్లి రజతోత్సవ సభను జయప్రదం చేద్దామని చేవెళ్ల బిఆర్ఎస్ యువ నాయకుడు బ్యాగరి సుదర్శన్ పిలుపునిచ్చారు. వరంగల్ ను గమ్యంగా చేసుకుని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలు ఉత్సాహం తో తరలిరావాలని ఆయన అన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఈ రజతోత్సవ వేడుకల ఉత్సవాలకు "పల్లె పల్లె కదలి తరలిరావాలన్నారు. ప్రతి ఊర్లో నూతన చైతన్యం వెల్లివిరుస్తోందన్నారు. 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానాన్ని పూర్తిచేసుకున్న భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) మరోసారి ప్రజల మద్దతుతో ముందుకు సాగేందుకు సిద్ధమవుతోందన్నారు. ఈ సభ కేవలం ఒక రాజకీయ కార్యక్రమం కాదు. ఇది ఒక విశాల సంకల్పానికి సంకేతం. ఉద్యమాన్ని గుర్తు చేసుకుంటూ, భవిష్యత్తు దిశగా ప్రజలను నడిపించే ప్రయత్నం అని ఆయన అన్నారు. ఉద్యమ కాలం నుంచీ తెలంగాణ రాష్ట్ర సాధన వరకూ మార్గనిర్దేశకుడిగా నిలిచిన నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఇప్పుడు భవిష్యత్తు తలుపు తట్టేందుకు సిద్ధమవుతున్నారన్నారు. రాష్ట్రంలో రాబోయేది బిఆర్ఎస్ పార్టీ అని మరోసారి ఈ రాష్ట్రానికి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## కారును ఢీకొన్న పెట్రోల్ ట్యాంకర్

పద్మక్రాంతి, ఏఫ్రిల్ 25 (చేవెళ్ల- ప్రతినిధి):

అతివేగంతో దూసుకు వచ్చిన పెట్రోల్ ట్యాంకర్ ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టింది. ఈ సంఘటనలో తండ్రి కూతురు తీవ్రంగా గాయపడ్డారు ఈ సంఘటన శుక్రవారం మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈనెల 25వ తేదిన మధ్యాహ్నం మూడున్నర గంటలకు చేవెళ్ల మండలం ఊరెళ్ళ గ్రమానికి చెందిన వృత్తిరీత్యా వ్యాపారి అయినా మాల రాజు (36) అతని కూతురు ప్రియాంషి (08) కలిసి తన టీఎస్ 07 హెచ్ ఎం 1089 నెంబర్ గల క్రెటా కార్ లో మొయినాబాద్ నుంచి చేవెళ్ల వస్తున్నారు. వారు ప్రయాణిస్తున్న కారు అప్ప రెడ్డి గూడా గేటు సమీపంలోకి రాగానే ఎదురుగా అతివేగంతో దూసుకు వచ్చిన టీఎస్ 08 యుజి 7117 నంబర్ గల పెట్రోల్ ట్యాంకర్ కారును ఢీ కొట్టింది. పెట్రోల్ ట్యాంకర్ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా జరిగిన ఈ సంఘటనలో కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసం అయింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన తండ్రి కూతుళ్ళను స్థానికులు చికిత్స నిమిత్తం చేవెళ్లలోని మహేందర్ రెడ్డి ఆస్పత్రికి తరలించారు అనంతరం మెరుగైన వైద్యం కోసం వారిని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. రాజు సోదరుడు మాల రవీందర్(45) ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా పని చేయాలి.

- బీజేపీ నాయకుడు బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి.




పద్మక్రాంతి, ఏప్రిల్ 25, ఉమ్మడి జిల్లా మహబూబ్ నగర్ బ్యూరో/ మిడ్జిల్ :

ఆత్మకూరు మండల బీజేపీ మండల అధ్యక్షుడు అశోక్ భూపాల్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన బీజేపీ మండల పదాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికీ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి హాజరై మాట్లాడారు..కార్యకర్తలకు స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా పనిచేయాలని, పార్టీ ఆదేశాలకు అనుగుణంగా, క్రమశిక్షణతో పని చేయాలన్నారు. పనిచేసే వారికే పార్టీ పదవులు దక్కుతాయని సూచించారు. అనంతరం ఆత్మకూరు మార్కెట్ యార్డుని సందర్శించి అక్కడ వరి ధాన్యం తెచ్చిన రైతులతో మాట్లాడుతూ, రైతులు పండించిన వరి ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వం కొనాలని, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను వెంటనే రైతుల అకౌంట్లో పడేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీ అశ్వని కుమార్, తమ్మలి వెంకటేష్, తమ్మలి విజయ్, మాజీ ఎంపీటీసీ అనిల్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ అంజి ముదిరాజ్ ,బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మనోహర్ గౌడ్, మండ్ల సురేష్, ఆనంద్, వేణు ముదిరాజ్, గోపాల్ రెడ్డి, సద్దలి వెంకట్రాములు, లక్ష్మీనారాయణ, చందు, మాసన్న, అశోక్ నందా, సుభాష్ నాయక్, లక్ష్మికాంత్, బల్ వీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్ర దాడి కి నిరసనగా షాద్ నగర్ పట్టణం లో

# ముస్లిం సోదరుల కొవ్వొత్తుల ర్యాలీ







షాద్ నగర్, ఏప్రిల్ 25 ( పద్మక్రాంతి ప్రతినిధి):

జమ్మూకాశ్మీర్ లో రెండు రోజుల క్రితం జరిగిన ఉగ్ర దాడుల నేపథ్యంలో భారత దేశం లో ప్రతిరోజు నిరసనలు, ర్యాలీ లు జరుగుతున్న సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్, షాద్ నగర్ ముస్లిం సోదరులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. స్థానిక రైల్వేస్టేషన్ నుండి పట్టణ ముఖ్యకూడలి (చౌరస్తా ) వరకు క్యాండిల్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పహల్గాం లో జరిగిన ఉగ్ర దాడి అత్యంత హేయ-ంమైన చర్య అని ఇది ఒక పిరికితనానికి నిదర్శనం అని తెలిపారు. ఇలాంటి ఉగ్ర దాడికి యావత్ భారత దేశం ప్రజలకు బాధాకరం ఐనప్పటికి వాళ్లకు సరైన గుణపాఠం నేర్పడానికి భారత ప్రభుత్వం వెనకడుగు వేయదు. ఇలాంటి క్లిష్టమైన సమయం లో యావత్ భారత దేశం ప్రజలు హిందూ, ముస్లిం, క్రిస్టియన్స్, సిక్కులు అందరు మన ప్రధాన మంత్రి వెనుక నిలబడడానికి సిద్ధంగా ఉన్నారు. ఉగ్రవాదులే కాకుండా వారి వెనుక ఉన్న ఉగ్ర నాయకులకు వారి స్తావరాలకు చీల్చి చేండాడి నాశనం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఇంకా వారు మాట్లాడుతూ ఉగ్రవాదుల ముఖ్య ఉద్దేశం ఏంటంటే భారత దేశం లో హిందూ ముస్లిం లను విడదీసి వారి మధ్య ఘర్షణలు చేయాలన్నదే వారి సంకల్పం. కానీ అది ఎప్పటికి జరగదు అని భారత దేశం లో హిందూ ముస్లిం లు అన్నదమ్ముల వలె కలిసి ఉంటారని వారి సంకల్పం ఇక్కడ పని చేయదని ఈ సందర్భంగా తెలిపారు. ఈ క్యాండిల్ ర్యాలీ లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మొహమ్మద్ ఇబ్రహీం, ఆశ్రఫ్ హుస్సేన్, ముబీన్ ఖాన్, ముబారక్ అలీ ఖాన్, ఆమెర్, హబీబ్, మున్నా,జాఫర్, జోజో జోన్సన్,సోహైల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇస్రో శాస్త్రవేత్త కస్తూరిరంగన్ కన్నుమూత

బెంగళూరు,ఏప్రిల్25(పద్మక్రాంతి):




ప్రముఖ శాస్త్రవేత్త, ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ కస్తూరి రంగన్(84) కన్నుమూశారు. బెంగళూరులోని ఆయన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయన పూర్తి పేరు కృష్ణస్వామి కస్తూరి రంగన్. కేరళలోని ఎర్నాకులంలో ఆయన జన్మించారు. ముంబై యూనివర్సిటీలో ఫిజిక్స్‌లో మాస్టర్స్ చేసిన రంగన్.. అహ్మదాబాద్ ఫిజికల్ రీసెర్చ్ లాబోరేటరీ నుంచి 1971లో డాక్టరేట్ అందుకున్నారు. 1990 నుంచి 1994 వరకూ ఆయన యూఆర్ఎసి డైరెక్టర్‌గా పని చేశారు. 1994 నుంచి 2003 వరకూ తొమ్మిదేళ్ల పాటు- భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ఛైర్మన్‌గా సేవలు అందించారు. జెఎన్‌యూ ఛాన్సలర్‌గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్‌గా కస్తూరిరంగన్ పనిచేశారు. 2003-2009 వరకూ ఆయన రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. అంతేకాకుండా ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. దీంతో పాటు- మోదీ సర్కార్ తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ముసాయిదా కమిటీకి అధ్యక్షుడిగా రంగన్ పని చేశారు. ఇస్రో శాస్త్రవేత్త నంబీ నారాయణన్ మీద దేశద్రోహం ఆరోపణలు వచ్చినప్పుడు ఇస్రో ఛైర్మన్‌గా ఉంది కస్తూరి రంగనే. 1969లో ఆయన లక్ష్మిని వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు సంతానం. శుక్రవారం ఉదయం ఆయన తుది శ్వాస విడిచినట్లు- కుటుంబసభ్యులు వెల్లడించారు. కస్తూరిరంగన్ 1990-1994 వరకు యూఆర్ఎసీ డైరెక్టర్‌గా పనిచేశారు. అనంతరం ఆయన 9 ఏళ్లపాటు- (1994-2003) ఇస్రో ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఆయన హయాంలో ఇస్రో తొలి లూనార్ మిషన్‌కు అడుగులు పడ్డాయి. జేఎన్‌యూ ఛాన్సలర్‌గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్‌గా కస్తూరిరంగన్ పనిచేశారు. 2003-09 మధ్య రాజ్యసభ సభ్యుడిగానూ ఉన్నారు. అంతేకాకుండా ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. అలాగే, 2004 నుంచి 2009 మధ్య కాలంలో బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్‌కు డైరెక్టర్‌గా పనిచేశారు.

## సిద్దిపేటకు తెలంగాణకు పేగుబంధం



- ఆనాడు కెసిఆర్ ఇక్కడి నుంచే కదిలారు
- యువత ర్యాలీని ప్రారంభించిన హరీష్ రావు

సిద్దిపేట,ఏప్రిల్ 25(పద్మక్రాంతి):

తెలంగాణ ఉద్యమానికి సిద్దిపేటకు పేగు బంధం ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. నేడు విద్యార్థులు, యువత చేపట్టిన పాదయాత్ర రేపు బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడానికి విజయ యాత్రగా కాబోతున్నదని చెప్పారు. సిద్దిపేట నియోజకవర్గం కేంద్రం రంగదాంపల్లి అమర వీరుల స్థూపం నుంచి వరంగల్ సభ వద్దకు వెయ్యి మంది విద్యార్థి, యువత చేపట్టిన పాదయాత్రను హరీశ్‌రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..నాడు సిద్దిపేట నుంచే కేసీఆర్ సైకిల్ యాత్ర చేపట్టి వరంగల్ సభకు ఊళ్లకు ఊళ్లు కదిలించారని గుర్తుచేశారు. చాలా పార్టీలు పుడుతుంటాయి, పోతుంటాయి.. కానీ బీఆర్ఎస్ మాత్రం లక్ష్యాన్ని ముద్దాడిందని తెలిపారు. కేసీఆర్ అనే ఒక గొంతు కోట్ల గొంతుకలను ఏకం చేసిందన్నారు. 14 ఏండ్ల ఉద్యమం, పదేండ్ల ప్రభుత్వం, ఇప్పుడు ఏడాదిన్నర ప్రతిపక్షం.. ఏ పాత్ర అయినా బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ పక్షమేనని స్పష్టం చేశారు. లంకలో రావణుడి అరాచకాలను అరికట్టడానికి ఆనాడు రామదండు కదిలింది. నేడు మన రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఎదిరించడానికి ఈ గులాబీ దండు కదిలిందని చెప్పారు. 'కాశ్మీర్‌లోని పెహల్గాం ఉగ్రదాడిలో మరణించిన వారికి 2 నిమిషాలు శ్రద్ధాంజలి ఘటిద్దాం. ఈరోజు మన సిద్దిపేట నుంచి పాదయాత్రలో బయలుదేరిన విద్యార్థి యువ మిత్రులకు, ఉద్యమకారులకు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరికీ శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నా. 44 డిగ్రీల ఎండను కూడా లెక్క చేయకుండా 1500 మంది ఈనెల 27న వరంగల్‌లో జరగబోయే పార్టీ రజతోత్సవం కోసం స్వచ్ఛందంగా తరలివచ్చిన మీకు హృదయపూర్వక శుభాకాంక్షలు.

## పిఠాపురంలో వందపడకల ఆస్పత్రికి పవన్ శంకుస్థాపన



కాకినాడ,ఏప్రిల్25(పద్మక్రాంతి):

పిఠాపురంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేశారు. 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా ఏపీ ప్రభుత్వం అప్ గ్రేడ్ చేసింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీ పడం అని తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు చేస్తే యాక్షన్ తీసుకుంటాం అని పేర్కొన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. ఇక, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి సారథ్యంలో పిఠాపురం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుంది అని డిప్యూటీ-సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేశాం.. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి పని చేస్తున్నాం అని వెల్లడించారు.

## మధుసూధన్ రావు కుటుంబ సభ్యులకు

# పరామర్శ

తన గుండె చెదరిందన్న నటి అనన్య నాగళ్ల



నెల్లూరు,ఏప్రిల్ 25(పద్మక్రాంతి):

సినిమా పరిశ్రమ నుంచి పవన్ తప్ప ఎవ్వరూ పహల్గామ్ బాధితుల ఇళ్లకు వెళ్లలేదు. కానీ, హీరోయిన్ అనన్య నాగళ్ల మాత్రం నెల్లూరు కావలిలో ఉన్న మధుసూదనరావు ఇంటికి వెళ్లింది. మధుసూదనరావు కుటుంబసభ్యుల్ని పరామర్శించింది. మధుసూదనరావు పార్థివదేహానికి నివాళులు అర్పించింది. అనంతరం అక్కడే ఉన్న మీడియా ప్రతినిధులతో ఆమె మాట్లాడింది. మీడియా ప్రతినిధులతో మాట్లాడిన తర్వాత అక్కడినుంచి వచ్చేసింది. గురువారం ఇందుకు సంబంధించి తన ట్విటర్ ఖాతాలో ఓ పోస్టు పెట్టింది. ఆ పోస్టులో పహల్గామ్ ఘటన గురించి చెబుతూ ఎ‌ం-ోషనల్ అయింది. పహల్గామ్ సంఘటన నాకెంతో బాధను కలిగించింది. ఈ రోజు నేను ఒక ఈవెంట్ కోసం నెల్లూరుకి వచ్చాను. ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వ్యక్తి నెల్లూరు పక్కన కావలి అని తెలుసుకొని చూసేందుకు వచ్చాను. మతం పేరు తెలుసుకుని మరీ చంపేయడాన్ని నేను తీసుకోలేకపోతున్నాను. మధుసూదనరావు గారి ఆత్మకు శాంతి కలగాలి. వారి కుటు-ంబానికి దేవుడు మనోధైర్యం ప్రసాదించాలి. భారత యువతగా మనం ఇలాంటి ఉగ్రవాద చర్యలను తీవ్రంగా ఖండించాలి. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు మన ప్రభుత్వం దృఢమైన చర్యలు తీసుకోవాలని కోరుకుంటు-న్నాను' అని పేర్కొన్నారు. నివాళులు అర్పిస్తున్న ఫొటోను, మీడియాతో మాట్లాడుతున్న ఫొటోను కూడా పోస్టులో షేర్ చేశారు.

Printed, Published and Owned by Ganji. Venkatesh, Printed At Nandini Printers H.NO . 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 And Published From H.NO. 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 Telangana State. Editor Ganji Venkatesh
RNI NO: TELTEL /2022/85167, Phone NO 9705347284, Email ID:Padmakranthi2022@gmail.com.